



# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | సోమవారం 14-04-2025 | సంపుటి - 21 | సంచిక -350 | రూ : 4 | పేజీలు: 8




# ప్రజల భూములకు.. భూభారతితో భరోసా

(మొదటిపేజీ తరువాయి)

వివరించారు. భూభారతి పోర్టల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు. ఆదివారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ''గత భారాస ప్రభుత్వం 2020లో తెచ్చిన ధరణి పోర్టల్ మాదిరిగా ఇది మూడు, నాలుగేళ్లకు పరిమితం కాదు. భవిష్యత్తులో ఏ సీఎం వచ్చినా అమలు చేసేలా పారదర్శకంగా రూపొందించాం. భూభారతిని రెఫరెండంగా తీసుకుని.. వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు వెళ్తాం. గత ప్రభుత్వ హయాంలో ధరణితో కొల్లగొట్టిన భూములపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాం. ఆ వివరాల్ని త్వరలోనే ప్రజలకు వెల్లడిస్తాం. భూభారతిపై ఎవరైనా ఫేక్ ప్రచారం చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. కొందరు కావాలనే ఆటంకాలు కల్పించే ప్రయత్నాలు చేయొచ్చు. అలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే ఆదేశించారు.

*** భూముల రక్షణ బాధ్యత ప్రభుత్వానిదే..**

రాష్ట్రంలో రైతుల భూముల రక్షణ బాధ్యత ప్రభుత్వానిదే. ఎవరూ ఆందోళన చెందొద్దు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగానే ధరణిని బంగాళాఖాతంలో వేసి, అందరికీ ఆమోదయోగ్యమైన భూభారతి చట్టాన్ని తీసుకొస్తున్నాం. ఇందులో రెవెన్యూ మంత్రిగా భాగస్వామిని అయినందుకు నా జన్మ ధన్యమైంది. పైలట్ ప్రాజెక్టులో భాగంగా మూడు మండలాల్లో భూములపై ప్రజల నుంచి మాన్యువల్‌గా ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరిస్తాం. జూన్ 2కల్లా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తాం. పైలట్ మండలాలకు నేను వెళ్తా. ఇతర మంత్రులూ పర్యటిస్తారు. నాడు ధరణి వచ్చాక 100 రోజులకుపైగా వెబ్‌సైట్ పనిచేయలేదు. భూభారతి పోర్టల్ ప్రారంభంతో భూముల రిజిస్ట్రేషన్లకు ఎలాంటి ఇబ్బందీ ఉండదు. మంగళవారం నుంచి యథాతథంగా రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. గత ప్రభుత్వం 2020 చట్టంలో సాదాబైనామా అంశాన్ని చేర్చకపోవడంతో సమస్య వచ్చింది. దాదాపు 6.5 లక్షల సాదాబైనామా దరఖాస్తుల్ని అప్పట్లో తిరస్కరించారు. ఆ తర్వాత వచ్చినవి కలిపి 9.5 లక్షల దరఖాస్తులున్నాయి. వీటిలో అర్హమైనవాటిని భూభారతి చట్టం కింద పరిష్కరిస్తాం.

*** 6 వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమిస్తాం**

భూముల సర్వేకు ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేశాం. ప్రభుత్వ సర్వేయర్ల సంఖ్య ఇక్కడ పరిమితంగా ఉంది. కర్ణాటకలో 17 వేల మంది ప్రైవేటు లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించారు. తెలంగాణలో తొలి దశలో ఐదారు వేల మందిని నియమించుకుంటాం. వారికి 90 రోజులపాటు జిల్లా కేంద్రాల్లో శిక్షణ ఇచ్చి.. లైసెన్సులు ఇస్తాం. వారికి విద్యార్హతగా ఇంటర్ లేదా డిగ్రీని నిర్ణయించే అవకాశం ఉంది. భూభారతి అమల్లోకి వచ్చాక.. తమ భూముల వివరాల కోసం అభద్రతతో ఒకేసారి కోటి మంది లాగిన్ అయితే సాంకేతిక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. అయినా, ఎవరూ ఆందోళన చెందొద్దు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్ఐసీ ఆధ్వర్యంలో నిర్వహించే పోర్టల్‌కు కొత్త అంశాలను జోడిస్తూ అత్యాధునిక వెర్షన్‌ను ప్రజలకు అందించే ప్రయత్నాలు సాగుతున్నాయి. రిజిస్ట్రేషన్లకు ఆటంకం లేకుండా పోర్టల్ అభివృద్ధి సాగుతుంది.

*** భూసమస్యల పరిష్కారానికి ట్రైబ్యునళ్లు**

గత ప్రభుత్వం వీఆర్ఏ, వీఆర్వో వ్యవస్థలను రద్దు చేసినా అవినీతి తగ్గలేదు. వీఆర్వో వ్యవస్థను మళ్లీ తీసుకొచ్చి అవినీతికి ఆస్కారం లేకుండా చూస్తాం. మే నెల మొదటి వారంలో గ్రామ రెవెన్యూ పాలనా అధికారుల వ్యవస్థను అమలులోకి తెస్తాం. ఇప్పటికే ఆ ప్రక్రియ ప్రారంభించాం. భూభారతిలో ఎమ్మార్వో స్థాయి నుంచి సీసీఎల్ఏ వరకు సుమారు ఐదు స్థాయుల్లో భూసమస్యల పరిష్కారానికి అధికారాలను వికేంద్రీకరించాం. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల సంఖ్య ఆధారంగా ట్రైబ్యునళ్లు ఏర్పాటు చేస్తాం. ఉమ్మడి జిల్లాలవారీగా లేదా కొన్ని జిల్లాలు కలిపి ఏర్పాటు కావొచ్చు. సమస్యలు తగ్గితే ట్రైబ్యునళ్లను కుదిస్తాం. ధరణిలో గతంలో ఉన్న 33 మాడ్యూళ్లను ఆరుకు కుదించాం. దీంతో అందరికీ పోర్టల్ సులభతరంగా ఉంటుంది. పైలట్ మండలాల్లో ప్రతి గ్రామానికి తహసీల్దార్ వెళ్తారు. ప్రతి మండలానికి అదనపు కలెక్టర్ స్థాయి అధికారి వెళ్తారు. ధరణిలో తప్పుల్ని సవరించగలిగాం కానీ మొత్తం పోర్టల్‌ను తొలగించలేకపోయాం. దానికి అప్‌గ్రేడ్ వెర్షన్‌ని అభివృద్ధి చేస్తున్నాం. రెండు, మూడు రోజుల్లో టెండర్లు పిలుస్తాం. కొద్ది నెలల్లో తాజా వెర్షన్‌తో మరో సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తాం. అది 50 నుంచి 75 ఏళ్ల వరకు ఉంటుంది' అని పొంగులేటి పేర్కొన్నారు.

*** సామాన్యులకూ అర్థమయ్యేలా పోర్టల్**

**- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం**

హైదరాబాద్: సామాన్య రైతులు సైతం సులభంగా అర్థం చేసుకునేలా భూభారతి పోర్టల్ ఉండాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పోర్టల్‌లోని సమాచారం విషయంలో భద్రతాపరమైన సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో భూభారతిపై ఆదివారం అధికారులతో సీఎం సమీక్షించారు. రాష్ట్రంలో మూడు మండలాల్లో భూభారతిని ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. దీనిపై శనివారం సమీక్షించిన ముఖ్యమంత్రి ఆదివారం మరోసారి అధికారులతో సమావేశమయ్యారు. భూభారతి నిర్వహణ బాధ్యతను విశ్వసనీయ సంస్థకు అప్పగించాలని సూచించారు. పోర్టల్ అత్యాధునికంగా ఉండాలని ఆయన అన్నారు. ఇది కనీసం వందేళ్లపాటు అమలులో ఉంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి, భూపరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిత్తల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, రెవెన్యూశాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్, సీసీఎల్ఏ కార్యదర్శి మకరంద్ పాల్గొన్నారు.

# సంక్షేమంలో దేశానికే తెలంగాణ ఆదర్శం

(మొదటిపేజీ తరువాయి)

సన్నాయి సంగీతం పాడారు తప్ప ఇవ్వలేదు. రేషన్ దుకాణాల్లో ప్రస్తుతం 90 లక్షల కార్డుల ద్వారా 2.85 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నాం. కొత్తగా వచ్చేవాటితో కలిపి మొత్తం కోటి కార్డుల ద్వారా 3.10 కోట్ల మంది లబ్ధి పొందుతారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ రేషన్‌లో సన్నబియ్యం పంపిణీ చేయడం లేదు. రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధత, అంకితభావానికి ఈ పథకం నిదర్శనం. నిరుద్యోగుల కోసం రూ.6 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పేరిట నూతన స్వయం ఉపాధి పథకాన్ని ప్రవేశపెట్టాం. మూడు నుంచి వారం రోజులపాటు శిక్షణ ఇచ్చి ఈ పథకాల గ్రౌండింగ్ పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశాం. జూన్ 2 నుంచి 9 వరకు రాజీవ్ యువ వికాసం అనుమతి పత్రాలు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తాం. గత పాలకులు రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసి అప్పగించారు. వాటన్నింటినీ సరిచేసుకుంటూ, ప్రజలకు సంక్షేమం అందించడంలో ఎక్కడా వెనక్కి తగ్గడంలేదు. రైతు రుణమాఫీ కోసం రూ.21 వేల కోట్లు, రైతు భరోసాకు రూ.18 వేల కోట్లు, సన్నధాన్యం బోనస్‌కు రూ.2,675 కోట్లు, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ కోసం రూ.12,500 కోట్లు ఖర్చు చేస్తున్నాం. నిరుద్యోగ యువతకు ఏడాదిలో 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేశాం. మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి జ్యాబ్ క్యాలెండర్ విడుదల చేశాం'' అని భట్టి వివరించారు. సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, తెలంగాణ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## పంటలను ముంచిన వడగళ్లు



సిద్దిపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పది వేలకు పైగా ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. వడగళ్ల వానలతో పలు గ్రామాల్లో మామిడికాయలు, ధాన్యం గింజలు రాలిపోయాయి. పలుచోట్ల వ్యవసాయ మార్కెట్లకు రైతులు తెచ్చిన ధాన్యం వాననీటికి కొట్టుకుపోయింది. జనగామలోని ఆర్టీసీ డిపో ఆవరణలో భారీ వృక్షం కూలిపోయింది. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలోని చామాపూర్‌లో విద్యుత్తు స్తంభాలు నేలకూలాయి. ఖమ్మం దేవరాపల్లి పాత జాతీయ రహదారిపై ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం టేకులపల్లిసీతారాంపురం సమీపంలో చెట్లు పడిపోవటంతో రెండువైపులా 4 కి.మీ. మేర రెండు గంటల పాటు వాహనాలు నిలిచిపోయాయి.

**21 రోజుల్లో.. 50 వేల ఎకరాల్లో పంట నష్టం**

రాష్ట్రంలో మార్చి నాలుగో వారం నుంచి ఇప్పటివరకు అకాల వర్షాలతో 50 వేలకు పైగా ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖ నివేదించింది. 8 వేల ఎకరాల్లోని మామిడి తోటల్లో కాయలు రాలిపోయాయి. మార్చి నెలాఖరు నుంచి ఈ నెల 2 వరకు కురిసిన వర్షాలతో 8,408 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వ్యవసాయ శాఖ నివేదించగా.. ఎకరానికి రూ.10 వేల చొప్పున సాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 3వ తేదీ నుంచి 8 వరకు మరో 14,956 ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లు నివేదిక అందగా... దానిపై రైతువారీ సర్వే వివరాలు వచ్చాక ఈ నెల 20న పరిహారం ప్రకటించే అవకాశం ఉంది. ఈ నెల 10 నుంచి ఆదివారం వరకు మరో 26 వేల ఎకరాల్లో నష్టం వాటిల్లినట్లు తాజా నివేదిక వెల్లడించింది. దీనిపై ఈ నెల 25న పరిహారం ప్రకటించే వీలుంది. ఈ నెలాఖరు వరకు వానలున్నాయని వాతావరణ శాఖ వెల్లడించడంతో అన్నదాతల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. దీంతో రైతులు వరి కోతలను వాయిదా వేస్తున్నారు.

**రాష్ట్రంలో మూడు రోజులపాటు వర్షాలు**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మరో మూడు రోజులపాటు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆదివారం తెలిపింది. సోమవారం ఖమ్మం, ములుగు, కొత్తగూడెం, నల్గొండ, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, సూర్యాపేట, యాదాద్రి, జనగామ జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడుతాయని పేర్కొంది. మంగళ, బుధవారాల్లో భద్రాద్రి, ఖమ్మం, ములుగు, జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని వివరించింది. ఆదివారం జనగామ, సూర్యాపేట, యాదాద్రి, భద్రాద్రి, ఖమ్మం, సిద్దిపేట జిల్లాల్లో వడగళ్లతో భారీ వర్షాలు పడ్డాయని తెలిపింది.

## ఉద్రిక్తంగానే ముర్షిదాబాద్

కోల్‌కతా: వక్ఫ్ (సవరణ) చట్టాన్ని వ్యతిరేకిస్తూ కొనసాగుతున్న ఆందోళనలతో పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లా ఉద్రిక్తంగానే ఉంది. కొత్తగా హింసాత్మక ఘటనలు చోటుచేసుకోకపోయినా పరిస్థితి నివురుగప్పిన నిప్పులా ఉంది. తాజాగా మరో 12 మందిని పోలీసులు అరెస్టు చేసినట్లు పోలీసులు ఆదివారం వెల్లడించారు. హింసాత్మక ప్రాంతాల నుంచి ప్రజలు పడవల్లో భగీరథి నది దాటి, పొరుగున ఉన్న మాల్దాకు వలసబాట పట్టారు. ఇంతవరకు 400 మంది వలసవెళ్లారని బెంగాల్ శాసనసభ విపక్ష నేత సువేందు అధికారి తెలిపారు. తృణమూల్ సర్కారు అనుసరిస్తున్న బుజ్జగింపుల ధోరణితో మతపరమైన అణచివేత పెరిగిపోయి ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరుగులు తీయాల్సి వస్తోందని ఆరోపించారు. పరిస్థితిని భద్రత బలగాలు క్షుణ్ణంగా సమీక్షిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు, ఇంటర్నెట్ సేవల నిలిపివేత కొనసాగుతున్నాయి. ప్రధాన రహదారుల్లో వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ముర్షిదాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో పలు దుకాణాలు, హోటళ్లు, ఇళ్లు, వాహనాలు కాలిపోయి కనిపిస్తున్నాయి. బయటి నుంచి వచ్చిన మూకల సభ్యులు తమ ఇళ్లకు నిప్పుపెట్టడంతోపాటు పురుషుల్ని కొట్టి, మహిళలు, బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## ఉక్రెయిన్‌పై ఉరిమిన రష్యా

కీవ్: యుద్ధం ముగించేందుకు ఓవైపు అమెరికా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న వేళ.. ఉక్రెయిన్‌పై రష్యా భారీస్థాయిలో విరుచుకుపడుతోంది. ఆదివారం సుమీ నగరంపై బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. ఈ దాడిలో 34 మంది మృతి చెందారు. 117 మంది క్షతగాత్రులయ్యారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. స్థానిక కాలమానం ప్రకారం 10.15 గంటలకు రష్యాకు చెందిన రెండు బాలిస్టిక్ క్షిపణులు సుమీ నగరాన్ని తాకాయి. క్రైస్తవులు పర్వదినంగా జరుపుకొనే 'పామ్ సండే' రోజునే ఈ దాడి జరగడం గమనార్హం. ఈ దాడిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీవ్రంగా మండిపడ్డారు. యుద్ధం ముగించాలని రష్యాకు ఏ కోశానా లేదని విమర్శించారు.

# నేటి నుంచి ఎస్సీ వర్గీకరణ అమలు

హైదరాబాద్: రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ సోమవారం నుంచి అమలు కానుంది. దాదాపు 30ఏళ్లపాటు వర్గీకరణ కోసం జరిగిన పోరాటానికి ప్రతిఫలంగా దీన్ని అమల్లోకి తీసుకువస్తూ ఉత్తర్వులు, నిబంధనలు జారీకానున్నాయి. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి రోజును వర్గీకరణ అమలు తేదీగా పేర్కొంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయనుంది. ఉత్తర్వుల తొలికాపీని సీఎం రేవంత్‌రెడ్డికి అందజేయాలని ఎస్సీ వర్గీకరణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం తుది సమావేశంలో నిర్ణయించింది. ఆదివారం హైదరాబాద్‌లో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. మంత్రులు దామోదర్ రాజనర్సింహ, సీతక్క, పొన్నం ప్రభాకర్, ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ జస్టిస్ షమీమ్‌అక్తర్ ఎస్సీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్, ఎస్సీ సంక్షేమ శాఖ డైరెక్టర్ క్షితిజ, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి పాల్గొన్నారు.

**2026 జనాభా లెక్కల తరువాత...**

రాష్ట్రంలో 2026 జనాభా లెక్కలు అందుబాటులోకి వచ్చిన తరువాత ఎస్సీ రిజర్వేషన్లు పెంచే విషయాన్ని పరిశీలిస్తాం. ప్రస్తుతం 2011 జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. తెలంగాణలో ఎస్సీ జనాభా 17.5 శాతానికి పెరిగింది. జనాభా లెక్కలు అందుబాటులోకి వచ్చిన తరువాత ఆ మేరకు చర్యలు తీసుకుంటాం. ఎస్సీ వర్గీకరణలో క్రీమీలేయర్ ప్రవేశపెట్టాలన్న కమిషన్ సిఫార్సును ఇప్పటికే ప్రభుత్వం తిరస్కరించింది'' అని ఉత్తమ్ తెలిపారు.

## వైకాపా బాధిత దళిత కుటుంబాలను ఆదుకుంటాం

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. వైకాపా నేతలు ధ్వంసం చేసిన ఇళ్లకు మరమ్మతులు చేయిస్తామని, ఇల్లు లేని వారికి స్థలం కేటాయించి గృహాన్ని నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రతి కుటుంబమూ ఆర్థికంగా స్థిరపడే మార్గం చూపిస్తామని భరోసా ఇచ్చారు. జగన్ పాలనలో అప్పటి మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రోద్బలంతో వైకాపా నేతల వేధింపులు, దాష్టీకాలకు గురైన పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం ఆత్మకూరు గ్రామానికి చెందిన పలువురు దళితులు.. ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఆదివారం రాత్రి కలిశారు. గత ఐదేళ్లలో వారు ఎదుర్కొన్న ఇబ్బందుల్ని ఆయనకు వివరించారు. ఆత్మకూరులో తెదేపా సానుభూతిపరులనే కారణంతో 127 ఎస్సీ కుటుంబాల్ని వైకాపా నేతలు, కార్యకర్తలు దారుణంగా వేధించారని, కొందరిని గ్రామ బహిష్కరణ చేశారని వాపోయారు. వారి అరాచకాల్ని తట్టుకోలేక ప్రాణభయంతో తాము పుట్టిన గ్రామాన్ని వదిలి వేరే ప్రాంతాల్లో తలదాచుకున్నట్టు తెలిపారు. ''అయినా వైకాపా వాళ్ల కడుపు మంట చల్లారలేదు. మా ఇళ్లను ధ్వంసం చేశారు. మా పొలాల్ని ఆక్రమించుకొన్నారు. కొంతమంది చేలు బీడుగా మారాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ధైర్యంగా స్వగ్రామానికి వచ్చాం'' అని చంద్రబాబుకు వారు వివరించారు.

**మీ పిల్లలకు ఉద్యోగాలిప్పిస్తా...**

వారి ఆవేదనను విన్న చంద్రబాబు...త్వరలోనే ఆత్మకూరు గ్రామాన్ని సందర్శిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి బాధిత కుటుంబాన్ని ఆదుకొని..అండగా నిలుస్తామన్నారు. ''పాడి, పౌల్ట్రీ పరిశ్రమ ఏర్పాటు చేసి మీకు శాశ్వత జీవనోపాధి కల్పిస్తాం. చదువుకున్న యువతకు నైపుణ్యశిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు పొందేలా చర్యలు తీసుకుంటా'' అని చంద్రబాబు ధైర్యం చెప్పారు. వర్గీకరణ గురించి వారి అభిప్రాయాలు కోరగా... ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించినందుకు చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు.

# మంగళగిరికి ఉజ్వల భవిష్యత్తు

తాడేపల్లి, మంగళగిరి : మంగళగిరి నియోజకవర్గానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని, పరిశ్రమలు తెచ్చి ఇక్కడి యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మంత్రి లోకేశ్ అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో ఆదివారం 'మన ఇల్లుమన లోకేశ్' కార్యక్రమం పండగ వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా 832 పేద కుటుంబాలకు శాశ్వతహక్కు కల్పిస్తూ మంత్రి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. తొలి విడతలో భాగంగా మొత్తం ఇప్పటి వరకు ఆయన 3,005 కుటుంబాలకు నూతన వస్త్రాలు పెట్టి...పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

**పేదలకు షరతులు పెట్టొదన్నారు..**

ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న పేదలకు ఇళ్లపై శాశ్వత హక్కు కల్పిస్తూ జీవో నంబరు 30 తీసుకురావడానికి మంత్రి నారా లోకేశ్ చొరవే కారణమని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. పట్టా తీసుకున్నాక నాలుగేళ్ల తరువాత అమ్ముకునే హక్కుతోపాటు రిజిస్ట్రేషన్‌కు కొంత నగదు చెల్లించాలని తాము ప్రతిపాదించామన్నారు. పేదలకు ఎలాంటి షరతులు వద్దని.. పట్టా తీసుకున్న రెండేళ్లకే వారు విక్రయించుకునే సౌలభ్యం కల్పించాలని మంత్రి లోకేశ్ కోరారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పట్టాలు ఇచ్చి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారని చెప్పారు.

**సానుభూతి కోసమే నాటకాలు..**

మంత్రి అనగాని మాట్లాడుతూ.. 'ప్రతిపక్ష హోదాలేని ప్రతిపక్ష పార్టీ నాయకుడు ఒకరున్నారు. ఎక్కడికి వెళ్లినా తనకు భద్రత తగ్గిందని అంటారు. 58 మందితో భద్రత ఆయనకు తప్ప ఎవరికి ఉంది' అని ప్రశ్నించారు. సానుభూతి కోసం ఆయన నాటకాలు ఆడుతున్నారన్నారు. గతంలో జగన్ సభా ప్రాంగణాల వద్ద సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్‌లను అవహేళన చేస్తూ ఫ్లెక్సీలు పెట్టేవారని.. సమాజానికి నేర్పించే విషయాలు ఇవేనా అని నిలదీశారు. శాసనసభలో భువనేశ్వరిని అవమానిస్తే వైకాపా నాయకులు హేళనగా నవ్వారన్నారు. ప్రతిపక్ష హోదాలేని పార్టీ నాయకుడి శ్రీమతి అయినప్పటికీ తమ సోదరిగా, వారి పిల్లలను మేనకోడళ్లుగా భావిస్తున్నామని, అందుకే ఆమెను అవమానించిన సొంత పార్టీ వ్యక్తిపైనే చర్యలు తీసుకున్నామన్నారు.

## బాణసంచా తయారీ కేంద్రంలో.. 'పెను విస్ఫోటం'

విశాఖపట్నం, కోటవురట్ల, నక్కపల్లి, పాయకరావుపేట: చుట్టూరా పచ్చటి పొలాలు. పక్కనే గెడ్డ వాగు జల సవ్వళ్లు. ఆహ్లాదంతో కట్టిపడేసే ఆ ప్రాంతం.. ఒక్కసారిగా భీతావహమైంది. భారీ పేలుళ్లతో అక్కడి నేల కంపించిపోయింది. ఏమైందో తెలుసుకునేలోగా భారీ ప్రాణనష్టం సంభవించింది. ఎగసిపడే మంటల్లో, ధ్వంసమైన రేకుల షెడ్ల శిథిలాల కింద ఐదుగురి మృతదేహాలు



ఛిద్రమై పడి ఉన్నాయి. కొందరి శరీరాలు కాలిపోయాయి. కొందరి కాళ్లు, మొండెం, తల వేరుపడి చెల్లాచెదురుగా పడిపోయాయి. అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నం శివారులోని బాణసంచా తయారీ కేంద్రంలో ఆదివారం భారీ పేలుడు ధాటికి 8 మంది ప్రాణాలు కోల్పోయారు. ఘటనాస్థలిలోనే ఐదుగురు చనిపోగా, కొన ఊపిరితో ఆసుపత్రిలో చేరిన వారిలో ముగ్గురు మృతిచెందారు. మరో 8 మంది తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్నారు. వారిలోనూ ఒకరి పరిస్థితి విషమంగా ఉంది.



# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | సోమవారం 14-04-2025 | సంపుటి - 22 | సంచిక - 350 | రూ : 4 | పేజీలు: 8


## పంటలను ముంచిన వడగళ్లు

- జనగామ, సిద్దిపేట నల్గొండ, యాదాద్రి, ఖమ్మం జిల్లాల్లో వేల ఎకరాల్లో పంటలకు నష్టం
- నెలాఖరు వరకు అకాల వర్షా లు!

హైదరాబాద్:: రాష్ట్రంలో అకాల వర్షాలు, వడగళ్ల వానలు హడలెత్తిస్తున్నాయి. ఆదివారం కురిసిన వర్షాలతో జనగామ,

తరువాయి 2లో





## నేటి నుంచి ఎస్సీ వర్గీకరణ అమలు

- ఉత్తర్వులు, విధివిధానాలు జారీ చేయనున్న ప్రభుత్వం
- జీవో తొలి కాపీని సీఎం రేవంత్‌కు ఇవ్వనున్న ఉపసంఘం
- 59 ఉపకులాలు మూడు గ్రూపులుగా వర్గీకరణ

2లో

## మంగళగిరికి ఉజ్వల భవిష్యత్తు

- పరిశ్రమలు తెచ్చి.. ఉద్యోగాలు కల్పిస్తాం
- 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమంలో మంత్రి లోకేశ్
- తొలి విడతలో 3,005 పేద కుటుంబాలకు పట్టాల పంపిణీ

2లో



## ఉక్రెయిన్‌పై ఉరిమిన రష్యా

- పండగవేళ సుమీ నగరంపై బాలిస్టిక్ క్షిపణులు
- 34 మంది మృతి.. 117 మందికి గాయాలు

2లో





## ఉద్రిక్తంగానే... ముర్షిదాబాద్...

- మరో 12 మంది అరెస్టు

కోల్‌కతా: వక్ఫ్ (సవరణ) చట్టాన్ని వ్యతిరేకిస్తూ కొనసాగుతున్న ఆందోళనలతో పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లా ఉద్రిక్తంగానే ఉంది. కొత్తగా హింసాత్మక ఘటనలు చోటుచేసుకోకపోయినా పరిస్థితి నివురుగప్పిన నిప్పులా ఉంది. తాజాగా మరో 12 మందిని పోలీసులు అరెస్టు చేసినట్లు పోలీసులు

తరువాయి 2లో

## బాణసంచా తయారీ కేంద్రంలో.. 'పెను విస్ఫోటం'

- ఘటనా స్థలంలోనే ఐదుగురి దుర్మరణం
- ఆసుపత్రిలో మరో ముగ్గురి మృత్యువాత
- 300 మీటర్ల మేర ఎగిరిపడిన శిథిలాలు, శరీర భాగాలు
- కేజీహెచ్‌లో ఐదుగురు, నర్సీపట్నంలో ముగ్గురికి చికిత్స
- సీఎం, డిప్యూటీ సీఎం దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల పరిహారం ప్రకటన.. ప్రధాని రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా

2లో



## సంక్షేమంలో దేశానికే తెలంగాణ ఆదర్శం

- గత పాలకులు సన్నబియ్యం సంగీతం పాడారు తప్ప ఇవ్వలేదు
- జూన్ 2 నుంచి రాజీవ్ యువ వికాసం అనుమతి పత్రాలు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**మధిర పట్టణం:** సంక్షే మంలో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శ మని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. 'పెద్ద సంఖ్యలో ఇన్ని సంక్షేమ పథకాలు ఎలా అమలు చేస్తున్నారని.. అన్ని రాష్ట్రాలూ మనవైపు చూస్తుండటం కాంగ్రెస్ ప్రభుత్వానికి గర్వకారణం' అని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా మధిరలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ''గత పాలకులు పదేళ్లపాటు సన్న బియ్యం

తరువాయి 2లో





## వైకాపా బాధిత దళిత కుటుంబాలను ఆదుకుంటాం

- వాళ్లు ధ్వంసం చేసిన ఇళ్లకు మరమ్మతులు చేయిస్తాం
- స్థలాలు మంజూరు చేసి ఇళ్లు నిర్మించి ఇస్తాం
- పల్నాడులో పిన్నెల్లి బాధితులకు చంద్రబాబు భరోసా
- ప్రాణభయంతో పుట్టిపెరిగిన ఊళ్లకు దూరంగా బతికామని దళితుల ఆవేదన

**అమరావతి:** గత ప్రభు త్వంలో వైకాపా వాళ్ల అరాచకాలు, దౌర్జన్యా లకు గురైన ప్రతి బాధిత కుటుంబాన్నీ అన్ని విధాలుగా ఆదుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం

తరువాయి 2లో

## ప్రజల భూములకు.. భూభారతితో భరోసా

- నూతన చట్టానికి నేడు శ్రీకారం
- జూన్ 2 నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఫిర్యాదుల స్వీకరణ
- ధరణితో కొల్లగొట్టిన భూములపై ఆడిట్.. త్వరలో వివరాల వెల్లడి
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- పోర్టల్‌ను నేడు ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని వెల్లడి

**హైదరాబాద్:** గత ప్రభుత్వం మాదిరి హడావిడిగా, తప్పులతో కాకుండా ఎంతో శ్రమించి భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని.. ప్రజల భూములకు భద్రత, భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి ఇకపై ఉండదని.. నూతన రెవెన్యూ చట్టం భూభారతి 2025 సోమవారం నుంచి అమలులోకి వస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో మూడు జిల్లాల్లోని మూడు మండలాల్లో పోర్టల్‌ను ప్రయోగాత్మకంగా అమలు చేసి సమస్యల్ని పరిష్కరిస్తామని.. జూన్ 2వ తేదీ నాటికి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని ఆయన

తరువాయి 2లో



# రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యం

* డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి




కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి ) : రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అన్నారు. జై బాపూ,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 10వ రోజు రాజీవ్ గృహకల్ప 26,31,32,33వ డివిజన్లలో పాదయాత్ర కార్యక్రమం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి తో పాటు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టిపిసిసి జనరల్ సెక్రటరీ నర్సారెడ్డి భూపతి రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి గ్రంథాలయ చైర్మన్ బొంగు నూరి శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి డివిజన్లకు కాలినడకతో ప్రజల మధ్యకు వెళ్లి మన దేశం గొప్పతనం మన రాజ్యాంగం గొప్పతనం తెలుపుతూ ప్రజలలో చైతన్యం కలిగిస్తూ ముందుకు వెళ్ళారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం గొప్పతనం తెలుపుతూ ప్రజలలో చైతన్యం కలిగిస్తున్న జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ అనే ఈ కార్యక్రమానికి మాతోపాటు మీరందరూ పాల్గొని మీ వంతు బాధ్యతను మీరు నిర్వహిస్తున్నందుకు ఎంతో గర్వపడుతున్నామని తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ మీకు మేమున్నాం అనే హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఆవుల జగదీష్ యాదవ్, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఎన్ జ్యోతి,ఏనుగుల మధుసూదన్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, ఏలూరి సత్య (నాని), లింగాల గంగాధర్, మామిళ్ళపల్లి శ్రీనివాస్, కృష్ణమరాజు, వీరబాబు, నారాయణరెడ్డి, జక్కా మధుసూదన్ రెడ్డి, మల్లికార్జున్, దాసరి మహేష్ కుమార్, అంజాద్, పంగా శ్రీనివాసరావు, ఫణి, శ్రీనివాస్ రాజు (మీసాల రాజు), ప్రేమ్ కుమార్, కోటేశ్వరి,మౌలేశ్వరరావు, సత్తిరెడ్డి,సరళ లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి, నరసింహారావు, గౌస్, పితాని శ్రీనివాసరావు, బాలకృష్ణ, శ్రీనివాస్ (ఆటో),కిషోర్, అమూర్తయ్య, అంజత్, రామకృష్ణ, ఈశ్వర్, శ్రీను, రాజు, దుర్గారావు, సురేష్, నాగభూషణం, సురేందర్ బాబు, రామానాయుడు, నాగన్న, ఆంజనేయులు, కనకరాజు, వీరేష్, లోకేష్, రాముడు, దామోదర్, రాజు, రమేష్, శివ, శ్రీనివాస్, సునీల్, రాంబాబు, బుజ్జి,సరితా రెడ్డి, రాణి, మార్తమ్మ, సత్యవతి, నవ్య, పార్వతమ్మ, ఎం సత్యవతి, ఎన్ సత్యవతి, ఉష, ధనలక్ష్మి, వరలక్ష్మి, సునీత, పుష్ప, లక్ష్మి, నాగమణి, చిన్ని, వీరబాబు, రఘు, బక్క హరి, మొరంపొడి శ్రీనివాస్,తలారి సాయి, బాలాజీ, శ్రీరామ్ రెడ్డి, సురేష్ యాదవ్,మల్లికార్జున్, ప్రవీణ్ (లడ్డు), డింపుల్, మేకల క్రాంతి, మహిపాల్, ఏ సురేష్, నర్సింగ్ రావు, దినేష్, గిరీష్, రాజు యాదవ్,నారాయణరెడ్డి, హరీష్, విజయ్, ప్రశాంత్ రెడ్డి, గూడూరు మురళి, మేడా శ్రీనివాసరావు, అల్లాడి మహేష్,సయ్యద్ రఫీ, చిరంజీవి, వెంకట్, సాంబశివరావు, వీరయ్య, దాసరి మహేష్, ఆంజనేయ వర్మ, దివాకర్ రెడ్డి, తులసీదాస్, రమేష్, గోలి శ్రీనివాస్, మురళీకృష్ణ, లోకనాథం, సత్యనారాయణ రెడ్డి, సురేందర్ యాదవ్, మహమూద్, పవన్, సుబ్బు, నవీన్, జి జిత్తు, మల్లికార్జున్,విష్ణు,శరత్, సాయిరాజ్,గిరిజా కుమారి, యశోద, శ్రీదేవి, కరుణ, సునీత, నగీన, లక్ష్మి , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ట్రస్మా మేడ్చల్ జిల్లా కమిటీ ఎన్నిక

**అధ్యక్షులు గా శ్రీకాంత్ రెడ్డి**

**ప్రధాన కార్యదర్శి గా బిర్రు ఆంజనేయులు**

**కోశాధికారి గా గిరిబాబు ల నియామకం**



శామీర్ పేట , (ప్రజా స్ఫూర్తి) : తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాల యాజమాన్యం సంఘం (ట్రస్మా) మేడ్చల్ జిల్లా నూతన కమిటీని ఆదివారం శామీర్ పేట లో జరిగిన ఒక కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అధ్యక్షులుగా కాప్రా మండలం కు చెం దిన శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కుత్బుల్లాపూర్ కు చెందిన బిర్రు ఆంజనేయులు, కోశాధికారిగా మేడ్చల్ చెందిన గిరిబాబు లను ఎన్నుకున్నారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎన్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, అధికార ప్రతినిధి రామచందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేష్, హనుమంత్ రెడ్డి, రాంనర్సయ్య లు హాజరై ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు ఎన్నికల సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చలు జరిపిన ఎన్నికల అధికారులు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారం పై నిరంతరం పాటుపడతామన్నారు. మునుముందు మన ముందు ఎన్నో సమస్యలు ఎదురు కాబోతున్నాయని స్పష్టం చేశారు. వాటన్నిటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సంఘటితంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను కరస్పాండెంట్లు అభినందనలు తెలిపారు. ఎన్నికల అధికారులుగా రాంచందర్, రాంరెడ్డి, సత్యారెడ్డి లు వ్యవహరించారు.

## బిపి మండల్‌కు భారత రత్న ప్రకటించాలి

- **బిసి టిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: దేశ జనాభాలో 50శాతంగా ఉన్న బిసిలకు రిజరేషన్లు కల్పించిన మహనీయుడు బిపి మండల్‌కు భారత రత్న ప్రకటించాలని బిసి టిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆదివారం బిపి మండల్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా బిపి మండల్ చిత్ర పటానికి బిసి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిపి మండల్‌కు అన్నింటా అన్యాయమే జరిగిందని, సగానికి పైగా ఉన్న బిసి జనాభా జాతి పితామహుడైన బిపి మండల్‌కు భారత రత్న ప్రకటించి, గౌరవించి తీరాల్సిందేనని, అంతేగాకుండా ఆయన జయంతి, వర్ధంతిలను అధికారికంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసిటిఎ రాష్ట్ర కార్యదర్శి బండారి మల్లేశం యాదవ్, డిటిఎఫ్ మండల అధ్యక్షులు అంజా గౌడ్, జాతీయ బీసీ యువజన సంఘం కార్యదర్శి ఈడుగురాళ్ల సురేష్ గౌడ్, కట్టా నర్సింలు, జి.నర్సింలు, దేవయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కుంగ్‌ఫూ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక




ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కుంగ్ ఫూ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్స్ అసోసియేషన్ సమావేశం ఇక్కడి కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా నలుమూలల నుండి 50 మంది కుంగ్‌ఫూ మాస్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాస్టర్లు జిల్లాలో కుంగ్‌ఫూ మార్షల్ ఆర్ట్స్ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలు పలు అంశాలను చర్చించారు. జిల్లాలో ప్రతిభవంతులైన క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు పలు అంశాలను చర్చించి తీర్మానించారు త్వరలో వాటిని జిల్లాలో అమలు చేయనున్నట్లు వీరు పేర్కొన్నారు. అనంతరం కుంగ్‌ఫూ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ అసోసియేషన్ కు నూతన కమిటీని మాస్టర్స్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**ఎన్నికైన నూతన కమిటీ**

అధ్యక్షులుగా ఐ.ఆదినారాయణ, కార్యనిర్వహక అధ్యక్షులుగా ఎన్. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా పి.కాశీ హుస్సేన్ , కోశాధికారిగా బి కనకరాజు, ఉపాధ్యక్షులుగా ఎస్.కె హుస్సేన్ ఖాన్, కే.శ్రీనివాస్, బి.మల్లికార్జున్,ఐ.మోహన్ రావ్ , వై.సుబ్రహ్మణ్యం,సంయుక్త కార్యదర్శులుగా బి. బుచ్చయ్య ,ఎం.రాజయ్య, హరిబాబు, ఎస్. సత్యనారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శిగా బి.సాగర్ , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా లీల శ్రీనివాస్ ,ఎస్. సతీష్, ఎం.దామోదర్ ,బాబు ,వి. శ్రీకాంత్,ఎస్.రమేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులంతా కుంగ్‌ఫూ మార్షల్ ఆర్ట్స్ అభివృద్ధి కొరకు తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు.రాష్ట్ర సీనియర్ మాస్టర్ ఐ.ఆదినారాయణ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో కోచ్ లు పలువురుసీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

* **ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి**






ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, మహనీయుల జయంతి ఉత్సవాల 3వ రోజున “21వ శతాబ్దంలో సామాజిక న్యాయ పునః పరిశీలన” అంశంపై జరిగిన సింపోసియముకు తెలంగాణ అకాడ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీ కె శ్రీనివాసరెడ్డి , హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు ఈ వెంకటేశు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ మౌలిక లక్ష్యమైన స్వేచ్ఛ సమానత్వం సోదర భావం సాధనకు మహనీయుల భావాజాలాన్ని పోరాట మార్గంలో పూర్తి పొందాలన్నారు. సమాజంలో అనేక అపసవ్య ధోరనుల లో మౌనం కాక ప్రశ్నలుగా విద్యార్థులు ముందుకు రావాలని కోరారు. ప్రాపంచికరణ వినిమయ తత్వం, పెట్టుబడిదారీ మాయాజాలంలో బ్రతుకులు నానాటికి దిగజారుతున్న క్రమం, సమాంతరంగా సామాజిక సంరక్షణ ప్రోత్సాహకాలైన రిజర్వేషన్లు ఇతరత్రా పథకాలలో కోత మరింత దుర్బలత్వంలోకి నెట్టే అంశాలుగా గుర్తించాలన్నారు. దక్షత బాధ్యతతో జవాబుదారీతనంతో పాలనను అందించే ప్రభుత్వాలను ఎన్నుకోవడంలో విద్యావంతుల పాత్ర కీలకమన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే నిజమైన హక్కుదారులన్న సత్యాన్ని గ్రామ గ్రామాల చేర్చాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అంబేద్కర్ స్ఫూర్తిగా అధ్యయనం పోరాటాలు సమాంతరంగా పరస్పర ప్రేరితాలుగా ఉండాలని కోరారు. అనంతరం కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆచార్యులు వెంకటేశు పేదరికం కేవలం ఆర్థిక కోణంలో కాక సామాజిక కోణంలో పరిశీలించి తగు పథకాలను రూపొందించాలని, సామాజిక పెట్టుబడి, మౌలిక వసతులు, ఆర్థిక వృద్ధి, పునః పంపిణీ వనరుల సంపద, ఐదు అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. పారదర్శకత, వికేంద్రీకరణ విధానాల రూపకల్పనలో తెలంగాణ యోధులు ఆచార్య శివయ్య, పీవీ నరసింహారావు, జి వెంకటస్వామిల పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్, సభాధ్యక్షులు డా కే ప్రేమ్సాగర్, ఉత్సవాల కమిటీ చైర్మన్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, డా మద్దిలేటి డా శ్రీదేవి, అరుణప్రియ, డా కళ్యాణి, డా వై ప్రశాంతి, మారం వెంకట రమణారెడ్డి, తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒకే కాన్పులో ఇద్దరు అమ్మాయిలు, ఒక బాబుకు జన్మనిచ్చిన తల్లి

* **ముస్తాబాద్ మండలంలో అరుదైన ఘటన**
* **ఆరోగ్యంగానే తల్లి, బిడ్డలు:**
* **డాక్టర్లు ఎరవెల్లి చంద్రశేఖర్ రావు, ఎరవెల్లి అనురాధ**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ఒకే కాన్పులో ముగ్గురు శిశువులకు జన్మనిచ్చింది ఓ తల్లి. ఈ అరుదైన ఘటన ముస్తాబాద్ మండలంలో చోటు చేసుకుంది. ముస్తాబాద్ మండలంలోని చిప్పలపల్లె గ్రామానికి చెందిన పోడేళ్ల సృజన భర్త మహేష్, డెలివరీ కోసం రెండు రోజుల క్రితం ముస్తాబాద్ పట్టణ కేంద్రంలోని శ్రీ తిరుమల నర్సింగ్ హోంలో అడ్మిట్ అయ్యింది. అయితే ఆ మహిళకు డాక్టర్లు టి.స్రవంతి, డాక్టర్ శ్రీకాంత్‌లు సర్జరీ ద్వారా డెలివరీ చేయగా, ముగ్గురు శిశువులు ఇద్దరు అమ్మాయిలు, ఒక బాబుకు జన్మనిచ్చింది. అయితే మొదటి కాన్పులో ఒక పాపకు జన్మనివ్వగా, ఆమెకు ఇది రెండవ కాన్పు. ఈ కాన్పులో ముగ్గురు శిశువులు, ఇందులో అమ్మాయిలు, ఒక బాబుకు జన్మనివ్వగా అరుదైన ఘటన కావడంతో అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు ఎరవెల్లి చంద్రశేఖర్ రావు, ఎరవెల్లి అనురాధ మాట్లాడుతూ ఇలాంటి కాన్పు ఎంతో అరుదైందని, పది వేల మందిలో ఒకరికి ఇలాంటి కాన్పు జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం తల్లి, ముగ్గురు పిల్లల ఆరోగ్యం బాగానే ఉందని తెలిపారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ శుద్ధి



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ నెల 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ముస్తాబాద్ మండల కేంద్రంలోని విగ్రహానికి పార్టీ నాయకులు ఆదివారం శుద్ధి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మేరుగు అంజా గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, కన్వీనర్ సొల్ల క్రాంతి, జిల్లా కార్యదర్శి మీసా సంజీవ్, అసెంబ్లీ కన్వీనర్ కారెడ్ల మల్లారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష రెడ్డి, చిట్నేని శ్రీనివాస రావు, వరి వెంకటేష్, మెంగని మహేందర్, జిల్లెళ్ళ మల్లేశం, కోల కృష్ణా, ఎదునూరి గోపి, మీసా స్వామి, దీటి సత్యం, ఓరగంటి సత్యం, సుంకరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పెంచాలి

* **ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రామవరం అడ్డ అధ్యక్షులు ఎస్ కె. జలీల్**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం నూతనంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు తేదీని మరో 10 రోజులు పొడిగించి కుల ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్లు త్వరగా వచ్చేలాగా చూడాలని ఆటో వర్కర్స్ యూనియన్ రామవరం అధ్యక్షులు జలీల్ కోరారు, అర్హులైన ఆటో సోదరులకు ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అండగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కోటాను కల్పించి కృషి చేయాలని డిమాండ్ చేశారు. అసలే ఉచిత బస్సు వలన ఆటో సోదరుల బ్రతుకులు చితికిపోయినది. ఈ యొక్క పథకంలో ఆటో సోదరులకు రిజర్వేషన్లు (పర్సంటేజ్) కల్పించి అర్హులైన ఆటో సోదరులకు లోన్లు మంజూరు చేయవలసిందిగా రామవరం అధ్యక్షునిగా డిమాండ్ చేశారు.

# ఏజెన్సీ వైద్య సేవల పై జిల్లా యంత్రాంగం స్పెషల్ ఫోకస్

* తీరిన వైద్యుల కొరత, మారుమూల ప్రాంతాలకు విస్తరించిన స్పెషాలిటీ వైద్యసేవలు...
* పెరిగిన ప్రసవాలు , ఇతర స్పెషాలిటీ సేవలు
* డి సి హెచ్ ఎస్, సూపెరింటెండెంట్ , ఆస్పత్రి సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్..







ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , అధికారుల సమన్వయంతో వైద్య ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపి మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు. ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తూ సూచనలు ఇస్తూ ప్రోత్సహిస్తూ జిల్లాలోని గిరిజన , పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. జిల్లాలో గత సంవత్సరంలో ముఖ్య మంత్రి, మంత్రులు ఆదేశాలు మేరకు వైద్యం పై శ్రద్ధ పెట్టి అధికారులు కొత్త మెరుగులు దిద్దుతున్నారు. వివరలోకి వెళ్తే...

*** తీరిన స్పెషలిస్ట్ వైద్యుల కొరత**

ప్రసూతి వైద్యులు , స్పెషాలిటీ వైద్యుల కొరత వేధిస్తున్న తరుణంలో అదనపు ప్రోత్సాహాలు ప్రకటించి నియమాకాలు చేపట్టారు తద్వారా మారుమూల ప్రాంతాలైన ఇల్లందు, అశ్వారావుపేట, మణుగూరు, చర్ల, భద్రాచలం వంటి ఆసుపత్రులలో వివిధ నిష్ణాతులైన వైద్యులు అందుబాటులోకి వచ్చారు. గతంలో నెలకు కేవలం 150 నుండి 200 ఉన్న ప్రసవాల సంఖ్య నేడు 538 కి చేరినది, ఎక్కడికక్కడ సుఖప్రసవానికి సంబంధించిన ప్రసూతి వైద్యులు, పిల్లల వైద్యులు, మత్తు వైద్యులు, స్కానింగ్ వైద్యులు, ఆపరేషన్ కు సంబంధించిన పరికరాలు , ఇతర వసతులు అన్నీ ఆసుపత్రులలో కల్పించారు.

*** తీరిన డయాలసిస్ రోగుల పాట్లు**

గతంలో డయాలసిస్ రోగుల వారి వైద్యం కోసం నెలలు కొద్ది వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేది. రోగి చనిపోతే తప్ప ఇతరులకు స్లాట్ దొరికే పరిస్థితి ఉండకపోయేది. అలాంటిది నేడు సుమారు 53 మిషన్లతో 248 మంది సేవలు పొందుతూ 170 ఖాళీలు ఉన్నాయి. కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లెందు, మణుగూరు, అశ్వారావుపేట, భద్రాచలం , చర్ల వంటి మారుమూల ప్రాంతంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం వలన గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారం తో అతి స్వల్ప కాలంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం పట్ల కిడ్నీ రోగుల పాట్లు తప్పించినట్లు అయింది.చర్ల లాంటి మారుమూల గిరిజన ప్రాంతంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడం అనేది గిరిజనులకు వైద్య సేవలు చేరువ చేయడంలో జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యుల చిత్తశుద్ధికి నిదర్శనం.

*** ఇల్లందులో మొదలైన ఫిజియోథెరపీ సేవలు**

ఫిజియోథెరపీ చికిత్స కొరకు రోగులు తమ సొంత ఖర్చులతో ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించే వారు, డాక్టర్ ఉన్నప్పటికీ పరికరాలు లేవని డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు ద్వారా తెలుసుకున్న స్థానిక శాసన సభ్యులు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి జిల్లా స్థాయి నిధులు తో రెండున్నర లక్షలతో ఫిజియోథెరపీ పరికరాలు మంజూరు చేయడం జరిగింది. తద్వారా రోజుకు 15 మంది రోగులు ఫిజియోథెరపీ సేవలు పొందుతున్నారు.

*** విష జ్వరాలు విజృంభిస్తున్న వేళ తీరిన మందుల కొరత**

విష జ్వరాలు జిల్లాలో విపరీతంగా విజృంభిస్తున్న వేళ జిల్లా కలెక్టర్ , జిల్లా మంత్రుల సమన్వయంతో మందులు , రక్త పరీక్షల కొరకు కావలసిన రీఏజెంట్స్ కొరకు సుమారు 90 లక్షల రూపాయలు మంజూరుచేసి మందుల కొరత తీర్చారు. తద్వారా రోగులపై ఆర్థిక భారం పడకుండా చేశారు.

*** మొదలవ్వనున్న కొత్త ఆసుపత్రుల భవంతులు**

ఇల్లందులో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవనం ఇటీవలే రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కాగా త్వరలో అశ్వారావుపేట, బూర్గంపహాడ్ మరియు చర్ల ఆసుపత్రుల భవంతుల శంకుస్థాపనలు జరగనున్నాయి.

*** వేసవి దృష్ట్యా రోగులకు ప్రత్యేక వసతులు**

జిల్లాలో ఎండలు మండిపోతున్న వేళ రోగులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఆసుపత్రిలో త్రాగునీటి కొరకు ఆర్వో వాటర్ ప్లాంట్, కూల్ వాటర్ ప్రీజ్ లు, కారిడార్లలో సరిపడా ఫ్యాన్లు, వార్డులలో కూలర్లు , ఆపరేషన్ వార్డులో ఏసీలు ఏర్పాటు చేసి రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక ప్రణాళికలతో ఏర్పాటు చేయడం

***డి సి హెచ్ ఎస్, సూపెరింటెండెంట్ , ఆస్పత్రి సిబ్బందిని అభినందించిన కలెక్టర్**

ఎప్పటికప్పుడు సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చి ప్రణాళికా బద్ధంగా సమస్యల పరిష్కారాల కోసం కృషి చేస్తున్న జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ జి. రవిబాబు గారు, వివిధ ఆస్పత్రి సూపెరింటెండెంట్ , అంకిత భావంతో మారుమూల ప్రాంతంలో పని చేస్తున్న వైద్య సిబ్బందిని జిల్లా కలెక్టర్ జితేష్ వి, పాటిల్ అభినందించారు. వైద్య సిబ్బంది మరింత బాధ్యతలతో సేవలు కొనసాగించాలని వారు కోరారు.

## బిజెపి కుట్రలను తిప్పికొట్టాల్సిన బాధ్యత అందరిది

* కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి




ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్:రాజ్యాంగాన్ని విచ్చినం చేయాలన్న బీజేపీ కుట్రలను తిప్పికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బాలయ్య ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి, మండల ఇన్‌ఛార్జి, మాజీ జడ్పిటిసి నాగం కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, గ్రామస్థులతో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ వారసత్వం, విలువలను కాపాడటానికి దేశవ్యాప్తంగా గ్రామాలు, మండలంలో ఐక్యత సాధించడానికి ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అవమానించిందని ఆరోపించారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదంతో ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో దోపిడే ధ్యేయంగా సాగిన పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల బండిలా పరుగులు పెడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ కే. శరత్ ను కలిసిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ కే. శరత్ ను సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

## సన్న బియ్యం పథకం పక్కదారి పట్టకుండా చూడాలి

* సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టడం హర్షనీయం
* సేవ్ కొత్తగూడెం సేవ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పథకం బాగుందని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ అన్నారు. నేడు ఆయన వండి తిని బియ్యం బాగున్నాయని హర్షం ప్రకటించాలి. అన్ని రేషన్ షాపుల్లో ఈ విధంగా ఉన్నాయో లేదో అని అనుమానం వ్యక్తం చేశారు. సన్న బియ్యం పథకం పేదలకు ఎంతో ఉపయోగమని తెలంగాణ రాష్ట్రంలో పండే సన్న వడ్లను కొనుగోలు చేసి ఆ బియ్యంను పేదలకు పంపిణీ చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలకు నమ్మకం కలగాలంటే ముఖ్యమంత్రి ,మంత్రులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పేదల ఇండ్లలో అన్నం తినడం కాకుండా వారి వారి కుటుంబ సభ్యులతో రేషన్ షాప్ బియ్యం వండించి తినాలని ఆయన కోరారు. అప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రతినిధుల మీద ప్రజలకు నమ్మకం కలుగుతుందని ఆయన అన్నారు. సన్న బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని. రేషన్ షాపుల వారు అవినీతి అక్రమాలకు పాల్పడితే వారి లైసెన్సులు రద్దు చేసి నిరుద్యోగులకు ఆ షాపులు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. సన్న బియ్యం పథకం ఆర్భాటాలు కాకుండా పేదలకు నమ్మకం కలిగేలా సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రంలో పండే సన్న వడ్లు కొనుగోలు వల్ల రైతులకు కూడా ఉపయోగం జరుగుతుందని దాని ద్వారా సన్న బియ్యం పథకం కూడా సక్రమంగా అమలు జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

* ఎంఏ ఇక్బాల్ సిపిఎం ఆలేరు పట్టణ కార్యదర్శి



అలేరు, (ప్రజాస్ఫూర్తి) : కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ అన్నారు. ఆదివారం ఆలేరు బస్టాండ్ వద్ద సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మలను దగ్ధం చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా పేద మధ్యతరగతి మీద భారాలు మోపే విధంగా పరిపాలన సాగిస్తుందని, ఆదానీ అంబానీ ల ఆస్తులు వందల రెట్లు పెరుగుతున్నప్పటికీ దేశంలో పేదరికం నిరుద్యోగం విలయతాండవం చేస్తున్నాయని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు దేశాన్ని అధోగతి పాలు చేశాయని పేదలు కడుపునిండా అన్నం తినే పరిస్థితిలేక కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. ప్రపంచ ఆకలి సూచిలో భారతదేశం 104వ స్థానానికి పడిపోయిందని ఏ విధంగా దేశ పరిస్థితులను చూసిన దేశం అన్ని రంగాలలో అన్నారు. గతంలో గ్యాస్ ధరలు పెంచినప్పటికీ పేదలకు ఉచితంగా ఇచ్చినటువంటి ఉజ్వల యోజన వినియోగదారుల పైన భారం మోపలేదని కానీ ఈసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉజ్వల యోజన పథకం లబ్ధిదారులకు సైతం 50 రూపాయలు గ్యాస్ పెంచడం కేంద్ర ప్రభుత్వం దోపిడీకి నిదర్శనం అని అన్నారు. గత 12 సంవత్సరాల బిజెపి పాలనలో గతంలో ఈ దేశాన్ని పరిపాలించిన అందరు ప్రధానులు చేసిన అప్పు కంటే మన నరేంద్ర మోడీ ఈ 12 సంవత్సరాల కాలంలో పదిరెట్లు అప్పు పెరిగిందన్నారు. లక్షల కోట్లుగా తీసుకొస్తున్న అప్పు , పెరిగిన సరుకుల ద్వారా పనుల ద్వారా వస్తున్నటువంటి లక్షల కోట్లు ఉన్నాయో ఎటువైపు పోతున్నాయో తెలియక దేశ ప్రజలు దిక్కుతోచే స్థితిలో ఉండాలని అన్నారు. పన్నులు పెరిగినప్పటికీ దేశంలో ఎవరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కొత్త పరిశ్రమలు స్థాపన జరగలేదని మరి దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడంలోనే బిజెపి ఆర్ఎస్ఎస్ అనుకూల శక్తులకు దాసోహం అయిన కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని అన్నారు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల వల్ల పరోక్షంగా ప్రభావం పడి నిత్యావాసర సరుకులు ధరలు ఆకాశాన్నంటాయని వెంటనే నియంత్రణ కోసం పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోరీగాడి రమేష్ బొప్పిడి యాదగిరి చెన్న రాజేష్ కాసుల నరేష్ మాదాని నవీన్ మోరీగాడి అశోక్ ఎండి మతిన్ ఎండి చెక్క పరశురాములు ఖలీల్ బర్ల సిద్ధులు ఖడ్గం సుదర్శన్ సాయిని కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

## పద్మశ్రీ వనజీవి రామయ్యకి ఘన నివాళులు



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: కోటి మొక్కలు నాటి పద్మశ్రీ అవార్డు పొందిన వనజీవి రామయ్య స్వర్గస్తులైనారు వారి గుర్తుగా భద్రాద్రి కొత్తగూడెం రామవరం లో వనజీవి రామయ్య గుర్తుగా మొక్కలు నాటి ఘన నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మహమ్మద్ రజాక్ (సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా ఐఎన్ టియూసీ వైస్ ప్రెసిడెంట్), మాట్లాడుతూ ప్రపంచానికి పచ్చదనాన్ని అందించటానికి తన జీవితాన్ని త్యాగం చేసి కోట్లాది గింజలని చెట్ల కింద ఏరి వాటిని చెట్లుగా మలిచి ఎందరికో ఆదర్శంగా ఉన్నారు. అని వారు ఈ సందర్భంగా వారి గురించి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వనజీవి రామయ్య కి ఘన నివాళులు అర్పించిన షేక్ గౌస్ భాయ్, (సింగరేణి కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ చీఫ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ), మాధవిగౌస్, మల్లికార్జున్, మధు, షంషీర్, మస్తాన్, కె ఎన్ రాజశేఖర్ ప్రధాని చే ప్రశంసలు అందుకున్న ప్రకృతి ప్రేమికుడు పాల్గొన్నారు..

## పంచశీల పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : మూసాపేట లోని పంచశీల పాఠశాల లో 20072008 లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం మూసాపేట లోని అభినందన గ్రాండ్ హోటల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అనాటి ఉపాధ్యాయులతో విద్యార్థులు అందరూ కలిసి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమ విద్యార్థులు ఇంకా మంచి స్థాయికి చేరుకొని, కుటుంబంతో సంతోషంగా ఉండాలని ఉపాధ్యాయులు దీవించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్, వైస్ చైర్మన్ అనిత, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, ప్రసాద్, సంతోష్, శాలిని, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# ధర్మరాజులాంటి జానారెడ్డి.. మంత్రి పదవి రాకుండా ధృతరాష్ట్రుడి పాత్ర

: మంత్రి పదవి కిరీటం కాదు.. బాధ్యత

* చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

* మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి








చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: మహాభారతంలో ధర్మరాజుల వ్యవహరించాల్సిన జానారెడ్డి.. నత మంత్రి పదవి విషయంలో ధృతరాష్ట్ర పాత్ర పోషిస్తున్నారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రం వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు హాజరయ్యారు. చౌటుప్పల్ మండల కేంద్రం బస్టాండ్ ఆవరణ జాతీయ రహదారి నుంచి ముఖ్య అతిథులకు వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. జాతీయ రహదారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ర్యాలీగా వ్యవసాయ మార్కెట్ యార్డు వద్దకు చేరుకున్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి వేముల రవీందర్ రెడ్డి నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేయించారు. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ గా ఆకుల ఇంద్రసేనారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా బోయ వెంకటేశం, కరంటోతు శంకర్, ఢిల్లీ చంద్రకళ, సప్పిడి సంజీవరెడ్డి, కాటేపల్లి నవీన్ గౌడ్, మహమ్మద్ గౌస్ ఖాన్, చిమ్ముల వెంకట్ రెడ్డి, పబ్బు శ్రీకాంత్, మర్రి రాజిరెడ్డి, సుర్వి వెంకటయ్య, దాచేపల్లి విజయ్, గజ్జల కృష్ణమూర్తిలు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన మార్కెట్ కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

* మంత్రి పదవి కిరీటం కాదు.. బాధ్యత

* మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తనకు పదవి ఇస్తే అలంకారం లాంటి కిరీటం కాదు, ఒక బాధ్యతగా వ్యవహరిస్తానన్నారు. ఒక ఇంట్లో ఇద్దరి మంత్రి పదవులు ఇస్తామని, దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రికెట్లో యూసుఫ్ పటాన్, ఇర్ఫాన్ పటాన్ ఇద్దరు అన్నదమ్ములు ప్రాతినిధ్యం వహిస్తే లేనిదే మంత్రి పదవులు ఇద్దరు ఇస్తే తప్పా అని ప్రశ్నించారు. 30ఏళ్లు మంత్రి పదవి అనుభవించిన జానారెడ్డి కి ఇప్పుడు రంగారెడ్డి, హైదరాబాద్ లకు మంత్రి పదవి ఇవ్వాలని గుర్తొచ్చిందన్నారు. హైదరాబాద్, మహబూబ్ నగర్, మెదక్ లాంటి జిల్లాల్లో మంత్రులకు ఇన్చార్జి బాధ్యతలు ఇచ్చినా ఎంపిలు గెలవలేదని, భువనగిరిలో ఒక ఎమ్మెల్యేగా తాను గెలిపించానని గుర్తు చేశారు. కేసీఆర్ ను గద్దె దింపాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి కేసీఆర్ ను గద్దె దింపిన. కమిట్మెంట్ తనదన్నారు. రాజగోపాల్ రెడ్డి అంటే గల్ల ఎగరేసుకొని ఉంటాడే తప్పా అడుక్కునే పొజిషన్లో ఉండడన్నారు. మంత్రి పదవి అనేది అడుక్కుంటే వచ్చేది, కాదు కెపాసిటిని బట్టి వస్తుందని, తనలాంటి వ్యక్తి మంత్రి పదవి ఇవ్వాలని పదేపదే అడుగుతుంటే చాలా బాధేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ పరిధిని పెంచి రైతులకు ఇంకా మంచి చేసే కృషి చేస్తానన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవాలన్న సంకల్పంతో ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతం ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నపుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. గతంలో పాలించిన పార్టీ ఒక కుటుంబ పార్టీ, రాచరికంతో కొనసాగిన పార్టీ, వారికి వంగి వంగి దండాలు పెట్టిన వారికె మంత్రి పదవులు ఇచ్చారని ఆరోపించారు. విద్యుత్ గురించి మాట్లాడే అర్హత ఏ పార్టీకి లేదని, కాంగ్రెస్ అంటేనే కరెంట్, కరెంటు అంటేనే కాంగ్రెస్ పార్టీ అన్నారు. రైతు రుణమాఫీ కొంతమంది రైతులకు ఇవ్వాల్సి ఉందని, అది వాస్తవమేనని, త్వరలోనే మిగిలిన రైతులకు రుణమాఫీ జరుగుతుందన్నారు. డబల్ బెడ్ రూమ్ పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు పేదలను మోసం చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోనే ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తుందన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ప్రతి ఎకరానికి నీరు అందించే బాధ్యత తనదేనన్నారు. ప్రభుత్వం పెట్టిన సన్నబియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

* ఎంపీగా గెలిపిస్తే రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిన మాట వాస్తవమే*

* భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

భువనగిరి ఎంపీగా తనను గెలిపిస్తే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిన మాట వాస్తవమేనని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. పదేళ్ల తర్వాత ఏర్పడిన ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనతోనే ముందుకెళ్తుందన్నారు. మంచి పథకాలలో వైఫల్యాలను సృష్టిస్తూ ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తుయని ఆరోపించారు. ప్రజలు వీటన్నిటిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. చౌటుప్పల్ మండలంలో పత్తి కొనుగోలు (సి సి) కేంద్రాన్ని కేంద్రమంత్రులతో మాట్లాడి త్వరలో ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. తాను పెద్ద పాపులర్ పర్సన్ కాదని, పార్టీలో కింది స్థాయి నుంచి కష్టపడితే, పార్టీ నాకు బి ఫాం ఇచ్చిందని, తన గెలుపు కోసం భుజాన్ని వేసుకొని గెలిపించిన వ్యక్తి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో రాజగోపాల్ రెడ్డి బాధ్యత తీసుకుంటేనే తాను గెలుస్తాననే నమ్మకంతో రాజగోపాల్ రెడ్డిని సీఎంతో స్వయంగా మేమే వెళ్లి బాధ్యత పెట్టామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి క్రియాశీలక పాత్ర రాజగోపాల్ రెడ్డిదన్నారు. 2014ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లీడర్లను ఆర్థికంగా ఆదుకున్న వ్యక్తి రాజగోపాల్ రెడ్డి అన్నారు.

* జిల్లాలోని అన్ని నియోజకవర్గాల మీద విజన్ ఉన్న వ్యక్తి రాజగోపాల్ రెడ్డి

* నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

జిల్లాలోని అన్ని నియోజకవర్గాలపై విజన్, సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని ఉద్దీపన చైర్మన్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. రాజకీయాల్లో ఒక భిన్నమైన సేవా దృక్పథం ఉన్న ఏకైక వ్యక్తి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. రాజగోపాల్ రెడ్డి లాంటి గొప్ప వ్యక్తికి పార్టీ మంత్రి పదవి ఇస్తే పార్టీ, ప్రభుత్వం మరింత బలపడుతుందని మేము భావిస్తున్నామన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామని, ఎక్కడ సంతకం చేయమన్నా చేస్తామన్నారు.

* రాజగోపాల్ రెడ్డికి రాష్ట్రమంతా అభిమానులే

* భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి జిల్లాలో కాదు, రాష్ట్రమంతా అభిమానులు ఉన్నారని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా మీద కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి పూర్తి పట్టు ఉందన్నారు. ప్రజల్లో, అభిమానుల్లో రాజగోపాల్ రెడ్డి స్థానం ఎప్పటికీ సుస్థిరంగా ఉంటుందన్నారు. చౌటుప్పల్ లాంటి పెద్ద వ్యవసాయ మార్కెట్ ను దళితులకు కట్టబెట్టి రాజగోపాల్ రెడ్డి సామాజిక సమానత్వాన్ని చాటుకున్నాడని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నటికీ సాధ్యం కానీ బీసీ రిజర్వేషన్, ఎస్సీ రిజర్వేషన్లను సాధ్యం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చౌటుప్పల్, భూదాన్ పోచంపల్లి, చిట్యాల, వలిగొండ మండలాల మాజీ ప్రజా ప్రతినిధులు, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న తరహా పారిశ్రామికవేత్తల సమస్యలపై కచ్చితంగా పోరాడి అండగా ఉంటా

* కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : చిన్న తరహా పారిశ్రామికవేత్తల సమస్యలపై కచ్చితంగా పోరాడి మీకు అండగా ఉంటానని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి ప్రశాంత్ నగర్ లోని రాజస్థాన్ కి చెందిన చిన్న తరహా పారిశ్రామికవేత్తలు ప్రభుత్వం అత్యధికంగా అన్నిటికీ టాక్సు విపరీతంగా పెంచిందని ముఖ్యంగా మున్సిపల్ టాక్స్ మూడు రెట్లు అధికంగా పెంచారని.. ఏమన్నా అడుగుతుంటే లంచాలు డిమాండ్ చేస్తున్నారని, దీంతో వ్యాపారాలు నిర్వహించుకోవడం చాలా కష్టతరమవుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని కలిసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా ఆదివారం కూకట్ పల్లి ప్రశాంత్ నగర్ ఇండస్ట్రియల్ ప్రాంతం లోని వారి వద్దకు వెళ్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మీరు ధైర్యంగా ఉండాలని ఇక్కడున్న వారంతా తెలంగాణ ప్రాంతానికి చెందిన వారేనని.. మీ సమస్యలపై కచ్చితంగా పోరాడి మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అన్ని విభాగాల అధికారులతో మాట్లాడి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, చిన్న తరహా పరిశ్రమ పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత
# వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య కు ఘన నివాళి

భువనగిరి, ప్రజాస్ఫూర్తి : వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ భువనగిరి చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ మా బాబాయి డాక్టర్ దరిపల్లి రామయ్య ను అందరూ వనజీవి రామయ్య గా పిలుస్తూ ఉంటారు. మొక్కలు నాటడానికి చెట్ల సంరక్షణకు తన జీవితాన్ని దారబోసిన అసాధారణ ప్రకృతి ప్రేమికుడు, పచ్చని వనాల కోసం ఆరు దశాబ్దాల పాటు పరితపించిన మహనీయుడు తన ఇంటి పేరుని వనజీవిగా మార్చుకున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ దరిపల్లి రామయ్య అని అన్నారు. దరిపల్లి అనంత రాములు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కరస్పాండెంట్ డాక్టర్ దరిపల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ మా కుమ్మరి ముద్దుబిడ్డ, మట్టిలో మాణిక్యం పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య నాకు ఊహ తెలిసిన అప్పటినుంచి మొక్కలు నాటాలి, మొక్కలు పెంచాలి, మొక్కలను సంరక్షించాలని, రామయ్య గారు ఎండాకాలం సమయంలో వృక్షాల నుంచి కిందపడిన విత్తనాలు సేకరించి వాటిని భద్రపరచి తొలకరి చినుకులు పడ్డప్పుడు కొండలు, గుట్టలు, లోయలు, నీటి సౌకర్యం ఉండే దగ్గర, సాగర్ కెనాల్ పక్కన విత్తనాలను వెదజల్లి పరితపించేవాడు.నిజమైన భూమి పుత్రుడు అని పర్యావరణ పరిరక్షణలో ఆయనది నిస్వార్థ సేవ అని, వృక్షో రక్షతి రక్షితః అనే నినాదాన్ని తన శరీరంలో భాగంగా చేసుకుని కోటికి



పైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం యొక్క ప్రాధాన్యాన్ని చాటి చెప్పారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల అసోసియేషన్ ఫైనాన్స్ సెక్రటరీ, శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు కోటి మొక్కలు నాటిన వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య కృషి స్ఫూర్తిదాయకమైంది. నేటి తరానికి ఆయన ఆదర్శప్రాయులు అని ప్రకృతి పర్యావరణం లేనిది మానవ మనుగడ లేదదే సిద్ధాంతాన్ని వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య గారు బలంగా నమ్మారు. ఒక వ్యక్తిగా మొక్కలు నాటడం ప్రారంభించి మొత్తంగా సమాజాన్ని ప్రభావితం చేశారు. తదనంతరం వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య పార్థివ దేహానికి ఖమ్మం జిల్లా పల్లెగూడెం రెడ్డిపల్లి పల్లె ప్రకృతి వనం వైకుంఠ దామం నందు అంతిమ వీడ్కోలు చేసి నివాళులు అర్పించి సంతాపం తెలియజేశారు. వారి భార్యా పిల్లలకు మనోధైర్యాన్ని నింపి ఎప్పుడూ మీకు తోడుగా ఉంటామని అన్నారు. ఆయనకు గుర్తుగా అతని సమాధి వద్ద ఒక మొక్కను నాటారు. వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య, ఈ లోకం విడిచి వెళ్లిన గాని అతని ఆత్మ ప్రతి మొక్కలోను ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెయిన్ బో సంస్థ, హైదరాబాద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లెల మాధవరావు మాట్లాడుతూ వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య గారు ఎండాకాలంలో విత్తనాలు సేకరించి వానాకాలం తొలకరి నందు విత్తనాలు నాటుతూ వృక్ష సంపదలను పెంచారని అన్నారు. రిటైర్డ్ సింగరేణి ఎంప్లాయ్ మరియు ఖమ్మం జిల్లా కుమ్మరి సంఘం నాయకులు మల్లెల లక్ష్మీపతి, వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య శిష్యులు వృక్ష ప్రేమికులు, స్వచ్ఛ ప్లాంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సురేష్ గుప్తా తో పాటు వరంగల్ జిల్లా నుండి దేశం కోసం ప్రకాశ్, నిజామాబాద్ నుండి గ్రీన్ జనార్ధన్, నల్గొండ సిరిసిల్ల జిల్లా నుండి ప్రకృతి ప్రకాశ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి రాజశేఖర్ పాల్గొన్నారు.



## ప్రజల గురించి ఆలోచిస్తుంది
# బిజెపి మాత్రమే

రాజాపేట, ప్రజాస్ఫూర్తి : కేవలం బిజెపి ప్రభుత్వం, ప్రధాని మోదీ మాత్రమే ప్రజల గురించి ఆలోచిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధి నిధులు అందిస్తున్నారని బీజేవైఎం జిల్లా నాయకులు బూర్గు రాజశేఖర్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావించి 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ ఇచ్చిన కార్యక్రమం గావ్ చలో బస్తి చలో కార్యక్రమం బేగంపేట గ్రామంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా యువమోర్చా జిల్లా నాయకులు బూరుగు శేఖర్ రెడ్డి, ఉపాధి హామీ కూలీలను కలిసి వారితో మాట్లాడారు. ఉపాధి హామీ కూలీలను కలసి సమస్యలు తెలుసుకొని కేంద్ర ప్రభుత్వం పథకాలు,లేబర్ ఇన్సూరెన్స్,పీఎం కిసాన్, రేషన్ బియ్యం లో కేంద్ర ప్రభుత్వం వాటా, ఎఫ్. సి. ఐ. మద్దతు ధరకు వడ్ల కొనుగోలు, గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం నిధులు వివరించారు. బేగంపేట గ్రామానికి చెందిన చిక్కుడు పాండు తలకు గాయమై ఆసుపత్రిలో చేరగా అతనికి ఆపరేషన్ నిమిత్తం జెల్ల పరమేష్ యువసేన తరపున జెల్లా పరమేష్ రూ.5000 లు నగదు సహాయం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ప్రసాద్, నాగరాజు,సందీప్ గౌడ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 60 శాతం ఉన్న తెలంగాణ రాష్ట్రం లో బీసీలదే రాజ్యాధికారం రావాలి

*** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**

కూకట్ పల్లి , (ప్రజాస్ఫూర్తి) : 60 శాతం ఉన్న తెలంగాణ రాష్ట్రం లో బీసీలదే రాజ్యాధికారం రావాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. ఆదివారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ని , బీసీ పొలిటికల్ జేఏసీ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుదగాని హరి శంకర్ గౌడ్ లను తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కూకట్ పల్లి కార్పొరేటర్ కంటెస్టెంట్ రామోజు శివ కుమార్ బోడుప్పల్ లోని క్యూ న్యూస్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ. రేపు వచ్చే ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి ఉంటాడని దీనికి ప్రతి ఒక్క బీసీ యువకులు అందరూ ఏకం కావాలని విజ్ఞప్తి చేశారు. కలిసిన వారిలో రాంబాబు, రవిరాజ్, టిఎన్ఎస్ఎఫ్ చేవెళ్ల పార్లమెంట్ నాయకులు సాయిరామ్, సందీప్, సీత, శ్రావణ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల హక్కులు కాపాడేందుకు రాజకీయాల్లోకి వస్తున్నా

**: ఏబీ వెంకటేశ్వరరావు**

అమలాపురం:కాళ్లు,చేతులు ఆడినంత వరకు సమాజం కోసం పని చేస్తానని ఉద్యోగవిరమణ చేసిన సందర్భంలో చెప్పానని, ఆ మాటకు కట్టుబడి రాజకీయాల్లోకి వస్తున్నానని ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావు అన్నారు. అమలాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల మెరుగైన భవిష్యత్ కోసం ప్రయత్నిస్తానన్నారు. ఈ సందర్భంగా వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డిపై విమర్శలు గుప్పించారు. వైకాపా విధ్వంసం సృష్టించిందని, రాష్ట్రాన్ని కోలుకోలేని దెబ్బ తీసిందని అన్నారు. వైకాపా నేతలకు సంఘంలో గౌరవం లేదన్నారు. “ఏపీకి పొంచి ఉన్న అతిపెద్ద ప్రమాదం జగన్‌మోహన్‌రెడ్డి. రాజకీయాలు అంటే సంపాదన అని ఆయన అనుకుంటారు. గత ఐదేళ్లలో జగన్ చేసిన విధ్వంసం అంతా ఇంతా కాదు. ఆయన వల్ల ఐదేళ్ల విలువైన సమయం కోల్పోయాము. అక్రమాలు చేసేవారికే ఆయన పెద్దపీట వేస్తారు. ప్రజలను కులాలు, వర్గాలుగా విడదీస్తారు. జగన్ కోసం బలైన మొదటి వ్యక్తి కోడికత్తి శ్రీను. అతడి జీవితాన్ని జగన్ చిదిమేశారు. ఐదు సంవత్సరాలు జైల్లో పెట్టించారు. సాక్ష్యం చెప్పకుండా కేసును జగన్ నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారు. జగన్ అభిమానులు పునరాలోచించుకోవాలి. కోడికత్తి శ్రీనుకు నా వంతు సహకారం అందిస్తా. జగన్ బాధితులకు అండగా ఉంటాను. జగన్ అక్రమాలు, అన్యాయాలు బయట పెడతాను. నేను పోరాడతాను. నా ప్రయత్నానికి అందరూ సహకరించాలి. జగన్‌పై కేసులు కోకొల్లలు.. వాటిపై పోరాడతాను” అని ఏబీ వెంకటేశ్వరరావు అన్నారు.



# అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరణ

*** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



యాదగిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన,అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాల కు సంబంధించిన పోస్టర్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ఆవిష్కరించారు. విపత్తులు ఏర్పడిన సంధర్భంలో ఏ పద్ధతి లో వాటిని ఎదురుకోవలో,అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వాటిని ఎలా నివారించాలో వాటిపై అవగాహన కార్యక్రమాలను ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించానున్నారు.ఈ మేరకు ఆ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్ ను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రిలీస్ చేశారు.

# గోవులను రక్షించి, సంరక్షిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న చల్లూరు గోశాల

*** గోవుల పంపిణీ పూర్తిగా అవాస్తవమని ఖండించిన ధ్యాన్ ఫౌండేషన్**

రాజాపేట, ప్రజా స్ఫూర్తి : చల్లూరు గోశాలలో గోవుల పంపిణీ పూర్తిగా అవాస్తవమని, కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ధ్యాన్ ఫౌండేషన్ తెలిపింది. ఆదివారం మాట్లాడుతూ 2014 సంవత్సరంలో రాజపేట మండలం చల్లూరు గ్రామంలో స్థాపించిన గోశాలలో అక్రమ రవాణా లో కళేబరాలకు తరలించకుండా రక్షించి గోషాలలో ఆవులను సంరక్షిస్తున్నట్లు ధ్యాన్ ఫౌండేషన్ మార్గదర్శక గురువు అశ్విని అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమె మాట్లాడుతూ గతంలో రైతులకు బర్రెలను ఉచితంగా పంపిణీ చేసినట్లు, ప్రస్తుతం ఇవ్వడం లేదని తెలిపారు. రైతులకు గోబర్ ను అందజేస్తున్నట్లు వివరించారు.

# ఘనంగా వికలాంగుల సంఘం అధ్యక్షుడు ఏసుబాబు జన్మదిన వేడుకలు

జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : అశోక చక్ర వికలాంగుల సంఘం అధ్యక్షుడు ఏసుబాబు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జగద్గిరిగుట్ట డివిజన్ మార్గుంనగర్ వద్ద నిర్వహించిన



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువజన నాయకులు కొలుకుల జైహింద్ హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జైహింద్ మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న యేసు బాబును అభినందించారు. ఏసుబాబు ని సన్మానించడం తనకు సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఏసుబాబు యాదవ్ అనే ఒక వికలాంగుడికి వీల్ చైర్ ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో తోట విజయకుమార్. ప్రవీణ్. గోపాల్. శంకర్. వినోద్. ఆంజనేయులు. ఝాన్సీ జ్యోతి. ప్రియా. నాగమణి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి విషాదం..
## మృతుల కుటుంబాలకు రూ.15లక్షల పరిహారం

అనకాపల్లి: అనకాపల్లి జిల్లాలో బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన అగ్నిప్రమాదం ఘటనలో ఎనిమిది మంది మృతి చెందడం తీవ్ర విషాదం నింపింది. కొటవురట్ల మండలం కైలాసపట్నంలో జరిగిన ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. అగ్నిప్రమాదంలో మరణించిన ఒక్కొక్కరికీ రూ.15లక్షలు చొప్పున ఆయా కుటుంబాలకు పరిహారంగా అందించనున్నట్లు హోంమంత్రి అనిత వెల్లడించారు. అగ్నిప్రమాదం ఘటన గురించి తెలుసుకున్న హోంమంత్రి అనిత హుటాహుటిన అక్కడికి వెళ్లి ఘటనా స్థలాన్ని పరిశీలించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. అనకాపల్లి అగ్నిప్రమాదంపై స్థానికులు, అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు సహాయక



చర్యలు చేపట్టారన్నారు. ప్రమాదంలో ఎనిమిది మంది మృతిచెందగా.. ఏడుగురికి గాయాలయ్యాయన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. అగ్నిప్రమాదంపై సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేశ్ ఆరా తీశారన్నారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరుగుతుందని చెప్పారు. బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో ఇలాంటి ఘటనలు జరిగితే రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు చొప్పున పరిహారం ఇచ్చేదని.. సీఎం చంద్రబాబు మానవతా దృక్పథంతో ఇచ్చిన ఆదేశాలతో రూ.15 లక్షల పరిహారం ప్రకటిస్తున్నట్లు అనిత వెల్లడించారు.

# ‘తిరుపతి తొక్కిసలాట’ ఘటనలో భూమన కరుణాకర్‌రెడ్డి హస్తం ఉండొచ్చు: బీఆర్ నాయుడు

తిరుపతి: తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఛైర్మన్‌గా భూమన కరుణాకర్‌రెడ్డి ఉన్న సమయంలో అనేక అక్రమాలకు పాల్పడ్డారని ప్రస్తుత తితిదే ఛైర్మన్ బీఆర్‌నాయుడు ఆరోపించారు. ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో భారీ అక్రమాలు చోటు చేసుకున్నాయని తెలిపారు. ఆదివారం తిరుపతి ఎస్వీ గోశాలను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. భూమన అతిపెద్ద అవినీతిపరుడని, తితిదేలో ఆయన కమీషన్ల ఛైర్మన్‌గా వ్యవహరించారని మండిపడ్డారు. “తితిదేని రాజకీయాల్లోకి లాగొద్దు. దేవుడితో పెట్టుకుంటే ఆయన చూస్తూ ఊరుకోడు. అనారోగ్యం, వృద్ధాప్యంతో గోవులు మరణించాయే తప్ప తితిదే సిబ్బంది నిర్లక్ష్యం లేదు. భూమన విడుదల చేసినవన్నీ మార్ఫింగ్ ఫొటోలే. గోశాల మాజీ డైరెక్టర్ హరినాథరెడ్డి వాటిని భూమనకు ఇచ్చారు. భూమనపై క్రిమినల్ కేసులు పెడతాం. వైకుంఠ ఏకాదశి టోకెన్ల తొక్కిసలాటలో భూమన హస్తం ఉండొచ్చు. తొక్కిసలాట సమయంలో హరినాథరెడ్డి అక్కడే ఉన్నారు. ఆయన కూడా ఆ ఘటనకు కారణం కావొచ్చు”అని బీఆర్ నాయుడు అన్నారు. గోశాలపై దుష్ప్రచారం చేసిన భూమనపై ఎన్డీయే కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనపై కేసు నమోదు చేయాలని కోరుతూ తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడుకి వినతి పత్రం అందజేశారు.



# షేక్ హసీనాపై మరోసారి అరెస్టు వారెంటు..!

బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాపై అక్కడి న్యాయస్థానం మరోసారి అరెస్టు వారెంట్ జారీ చేసింది. అధికారాన్ని దుర్వినియోగం చేసి అక్రమంగా భూమిని స్వాధీనం చేసుకున్నారంటూ హసీనాతో పాటు ఆమె సోదరి రెహానా, మరికొందరిపై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఆదివారం అరెస్టు వారెంట్ జారీ అయింది. హసీనాతో పాటు ఆమె సోదరి, బ్రిటీష్ ఎంపీ తులిప్ రిజ్వానా సిద్ధిక్, మరో 50 మంది అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ అవినీతి నిరోధక కమిషన్






(ACC) ఆరోపిస్తూ బంగ్లాదేశ్ కోర్టులో పిటిషన్ ఛార్జిషీట్లు చేసింది. వీటిని పరిశీలించిన న్యాయస్థానం.. అరెస్టు వారెంట్ జారీ చేసినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. తదుపరి విచారణను కోర్టు ఏప్రిల్ 27కు వాయిదా వేసింది. ఇదిలా ఉండగా.. అక్రమంగా నివాస స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారని ఆరోపిస్తూ షేక్ హసీనా, ఆమె కుమార్తె సైమా వాజెద్ పుతుల్, మరో 17 మందిపై బంగ్లాదేశ్ కోర్టు ఇటీవల అరెస్టు వారెంటును జారీ చేసింది. రాజధాని శివారులోని పుర్బాచల్ ప్రాంతంలో ప్రభుత్వ అధీనంలో ఉన్న భూమి లీజుకు సంబంధించిన అభియోగంపైనా ఏసీసీ తన దర్యాప్తు నివేదికను కోర్టుకు సమర్పించింది. మాజీ ప్రధానమంత్రి, ఆమె కుటుంబ సభ్యులకు ఢాకాలో గృహ సౌకర్యాలు ఉన్నా..నివాస స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారని ఏసీసీ ఆరోపించింది. అయితే.. నిందితులు పరారీలో ఉన్నందున ఢాకా మెట్రోపాలిటన్ సీనియర్ స్పెషల్ జడ్జి జాకీర్ హొస్సేన్ గాలిబ్ అరెస్టు వారెంట్ జారీ చేశారు. ఈ క్రమంలో మరోసారి న్యాయమూర్తి తాజా ఆదేశాలు ఇచ్చారు.



# వీఐపీ బ్రేక్ దర్శన ఎన్‌రోల్‌మెంట్ స్లిప్‌పైనే గదుల కేటాయింపు

తిరుమల : శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనం కోసం సిఫారసు లేఖలతో వచ్చే భక్తులకు దర్శన ఎన్‌రోల్‌మెంట్ స్లిప్‌పైనే గదులు కేటాయించే విధానాన్ని శనివారం తితిదే అదనపు ఈఓ కార్యాలయంలో ప్రారంభించారు. ఇప్పటి వరకు భక్తులు తమకు సిఫారసు చేసిన వారి అసలు ధ్రువపత్రాలతోపాటు ఒక జిరాక్స్ ప్రతి తీసుకురావాల్సి ఉండేది. ఆ జిరాక్స్ ప్రతిపై అదనపు ఈఓ కార్యాలయ సిబ్బంది గదుల కేటాయింపునకు స్టాంపింగ్ చేసేవారు. ఇందు కోసం క్యూలో ఎక్కువ సమయం వేచి ఉండాల్సి వచ్చేది. భక్తులు ఇబ్బంది పడేవారు. ఈ నేపథ్యంలో తితిదే అదనపు ఈఓ వెంకయ్య చౌదరి ఈ ప్రక్రియను సులభతరం చేశారు. భక్తుడు దర్శన ఎన్‌రోల్‌మెంట్ స్లిప్‌తో గదుల కేటాయింపు కేంద్రాల వద్దకు వెళ్లి స్కానింగ్ చేస్తే చాలు.. నేరుగా గదులు పొందొచ్చు.

# నెట్టింట కళ్యాణ్ రామ్ అర్జున్ సన్నాఫ్ వైజయంతి ఫీవర్ టాప్ 1 ప్లేస్‌లో ట్రెండింగ్



**టాకీస్:** టాలీవుడ్ యాక్టర్ నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తున్న తాజా ప్రాజెక్ట్ అర్జున్ సన్నాఫ్ వైజయంతి. మాస్ యాక్షన్ డ్రామాగా వస్తోన్న ఈ చిత్రాన్ని ప్రదీప్ చిలుకూరి డైరెక్ట్ చేస్తుండగా.. ఈ సయీ మంజ్రేకర్ హీరోయిన్‌గా నటిస్తోంది. లేడీ సూపర్ స్టార్ విజయశాంతి కీలక పాత్రలో నటిస్తోంది. కాగా ఈ మూవీ ట్రైలర్‌ను విడుదల చేయగా మంచి స్పందన రాబట్టుకుంటోంది.

ట్రైలర్ నెట్టింట నంబర్ 1 స్థానంలో ట్రెండింగ్ అవుతోంది. తాజా అప్‌డేట్ సినిమాపై హైప్‌ను మరింత పెంచేస్తోంది. కర్తవ్యం సినిమాలో వైజయంతిగా సిల్వర్ స్క్రీన్‌ను షేక్ చేసిన విజయశాంతి మరోసారి ఈ చిత్రంలో మెరువబోతున్నట్టు విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. తల్లీకొడుకులుగా కళ్యాణ్ రామ్, విజయశాంతి మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలువబోతున్నాయని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్ సోహైల్ ఖాన్ విలన్‌గా నటిస్తుండగా.. శ్రీకాంత్, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్‌తో కలిసి సంయుక్తంగా ఈ మూవీని తెరకెక్కిస్తోంది. బీ అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న హీరోయిన్ మీనాక్షి చౌదరి

**టాకీస్:** టాలీవుడ్ హీరోయిన్ మీనాక్షి చౌదరి తిరుమల శ్రీవారిని దర్శించారు. వీఐపీ బ్రేక్ దర్శనం సమయంలో వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబీకులతో వచ్చిన నటికి దేవస్థానం అధికారులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం రంగనాయక మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి.. శేషవస్త్రంతో సత్కరించి.. తీర్థ ప్రసాదాలు అందజేశారు. పలువురు భక్తులు మీనాక్షితో ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపించారు.

మీనాక్షి సినిమాల విషయానికి వస్తే చివరిసారిగా 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో నటించింది. అనిల్ రావిపుడి దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీలో హీరోగా విక్టరీ వెంకటేశ్, ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి కీలక పాత్రలు పోషించారు. సినిమా బాక్సాఫీస్ వద్ద భారీగా కలెక్షన్ రాబట్టింది. ప్రస్తుతం నవిన్ పొలిశెట్టి హీరోగా తెరకెక్కుతున్న అనగనగా ఒక రాజు మూవీలోనూ హీరోయిన్‌గా నటిస్తున్నది.

# దివి నుంచి దిగివచ్చిన రంగుల చిలక..

టాకీస్: సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసి పాపులర్ అయిన దివి.. ఆతర్వాత విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది. సినిమాల పట్ల ఆసక్తితో 2017లో మోడలింగ్‌తో తన కెరీర్‌ను ప్రారంభించింది ఈ అమ్మడు. 2018లో "లెట్స్ గో" అనే లఘు చిత్రంతో నటనలోకి అడుగుపెట్టింది. 2019లో మహేష్ బాబు నటించిన మహర్షి సినిమాతో తెలుగు సినిమా రంగంలోకి ప్రవేశించింది. 2019లో మహేష్ బాబు నటించిన మహర్షి సినిమాతో తెలుగు సినిమా రంగంలోకి ప్రవేశించింది. ఆ సినిమాలో మహేష్ బాబు ఫ్రెండ్ గా చిన్న పాత్రలో మెరిసింది. ఆ తర్వాత ఏ1 ఎక్స్‌ప్రెస్ (2019), క్యాబ్ స్టోరీస్ (2021), గాడ్ ఫాదర్ (2022) వంటి సినిమాల్లో నటించింది. మొన్నామధ్య దివి నటించిన లంబసింగి (2024) సినిమా హీరోయిన్‌గా ఆమెకు మంచి గుర్తింపు తెచ్చింది. దివి 2020లో బిగ్ బాస్ తెలుగు సీజన్ 4లో కంటెస్టెంట్‌గా పాల్గొని విశేషమైన గుర్తింపు పొందింది. ఈ షో ఆమెకు బాగా పాపులారిటీ తెచ్చిపెట్టింది. హైదరాబాద్ టైమ్స్ 2020లో ఆమెను టీవీ రంగంలో మోస్ట్ డిజైరబుల్ వుమన్గా ప్రకటించింది. దివి సోషల్ మీడియాలో చురుకుగా ఉంటూ, తన ఫోటోషూట్‌లతో అభిమానులను ఆకర్షిస్తుంది. ప్రస్తుతం ఆమె సినిమాలు, వెబ్ సిరీస్‌లు, మరియు ఫ్యాషన్ ఈవెంట్‌లలో సందడి చేస్తూ కెరీర్‌లో ముందుకు సాగుతోంది. తాజాగా దివి షేర్ చేసిన ఫోటోలు కుర్రాళ్లను కవ్విస్తున్నాయి. ఈ ఫొటోల్లో తన అందంతో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈ ఫోటోల పై నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఈ ముద్దుగుమ్మ కు మరిన్ని సినిమా ఆఫర్స్ రావాలని కోరుకుంటున్నారు.




# ఈ బ్యూటీ ఇలా మారిందేంటి..

## నెటిజన్స్ ట్రోల్స్‌పై స్పందించిన నటి




టాకీస్: ఇటీవలి కాలంలో ముద్దుగుమ్మలు అందంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ క్రమంలో సర్జరీలు కూడా చేయించుకుంటుండడం మనం చూస్తూనే ఉన్నాం. కొందరికి సర్జరీ కలిసొచ్చిన మరి కొందరికి వికటించి ఫేస్ షేప్ మారిపోతూ ఉంటుంది. తాజాగా బాలీవుడ్ నటి మౌనీ రాయ్ మరింత అందంగా కనిపించేందుకు ముఖానికి సర్జరీ చేయించుకున్నట్టు బీ టౌన్‌లో తెగ ప్రచారం నడుస్తుంది. అయితే ఇటీవల ఫేస్ సర్జరీలు చేయించుకున్న నటీమణులపై ట్రోలింగ్ జరుగుతుండడం మనం చూస్తూనే ఉ న్నాం. ఈ క్రమంలోనే మౌనీ రాయ్‌ను లక్ష్యంగా చేసుకుని ట్రోల్స్ చేస్తున్నారు. మౌనీ రాయ్ తదుపరి చిత్రం "ది భూత్నీ" సినిమా ఈవెంట్‌లో పాల్గొన్నప్పటి నుండి ఆమెపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అందం కోసం ఈమె సర్జరీ చేయిచుకుందని, ముఖ కవళికలు కూడా పూర్తిగా మారిపోయాయని కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే నెట్టింట తనపై సాగుతున్న ప్రచారంపై మౌనీ రాయ్ స్పందించారు. నాపై కామెంట్స్ చేసేవాళ్లు నాకు కనిపించరు. కాబట్టి వాళ్ల మాటలకు నేను బాధపడాల్సిన అవసరం ఏ మాత్రం లేదు. వారి మాటలని నేను పెద్దగా పట్టించుకోను కూడా. వేరే వాళ్లని ట్రోల్స్ చేస్తూ ఆనందం పొందాలని అనుకున్నవాళ్లని మనం ఏం చేయలేము. ఎవరికి నచ్చినట్టు వారిని జీవించనివ్వండి అంటూ వేదాంత ధోరణితో మాట్లాడింది మౌనీరాయ్.

ఇక సీరియల్ నటిగా కెరీర్ ప్రారంభించిన మౌనీ రాయ్‌%ా % "నాగిని" సీరియల్‌తో అన్ని భాషల్లో అభిమానులను సొంతం చేసుకున్నారు. అక్షయ్ కుమార్ నటించిన "గోల్డ్" చిత్రంతో వెండితెరకు పరిచయమై ఈ చిత్రంతో ఎంతగానో అలరించింది.ఇక బ్రహ్మాస్త్ర చిత్రంలో నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించి మెప్పించింది. ఈ చిత్రంలో మౌనీ రాయ్ నటనకి మంచి మార్కులు కూడా పడ్డాయి. ప్రస్తుతం ఈ అమ్మడు "ది భూత్నీ"లో నటిస్తున్నారు. సంజయ్ దత్ ప్రధాన పాత్రలో నటించిన ఈ హారర్ మూవీ ఏప్రిల్ 18న విడుదలకానుంది. ఈ సినిమాపై మౌనీ రాయ్ ఎన్నో అంచనాలు పెట్టుకుంది.

# నాని అభిమానులు గెట్ రెడీ..

## హిట్ 3 ట్రైలర్ లాంచ్ వెన్యూ, టైం ఫిక్స్

**టాకీస్:** టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి హిట్ ఫ్రాంచైజీ హిట్ 3. శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన హిట్ ఫ్రాంచైజీలో వస్తోంది. తాజాగా మేకర్స్ ట్రైలర్ లాంఛ్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ ట్రైలర్‌ను వైజాగ్‌లో లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు.



ఏప్రిల్ 14న సంగం థియేటర్‌లో ఉదయం 10: 30 గంటలకు ట్రైలర్‌ను లాంచ్ చేయనున్నారు. ఈవెంట్‌కు హాజరు కాలేని వారి కోసం ట్రైలర్‌ను 11:07 గంటలకు ఆన్‌లైన్‌లో కూడా విడుదల చేయనున్నారు. ఇప్పటివరకు విడుదల చేసిన రషెస్ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. ట్రైలర్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి. హిట్ 3 కోసం అర్జున్ సర్కార్ డ్యూటీలో చేరిపోయాడు.. అంటూ మేకర్స్ ఇప్పటికే నాని పాత్రపై స్నీక్ పీక్ అందిస్తూ షేర్ చేసిన గ్లింప్స్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. హిట్ 3 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా సినిమా థియేటర్లలోకి సందడి చేయనుంది. నాని హెూం బ్యానర్ వాల్‌పోస్టర్ సినిమా, యునానిమస్ ప్రొడక్షన్స్ పై ప్రశాంతి త్రిపురనేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే హిట్ ఆఫీసర్ అర్జున్ సర్కార్‌గా నాని సిగార్ తాగుతూ, రక్తపు చేతులతో కారు నడుపుతూ, మరోవైపు గొడ్డలితో స్టైలిష్‌గా కనిపిస్తూ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నాడు. ఈ మూవీకి మిక్కీ జె మేయర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# ప్రభాస్ అభిమానులకి పూనకాలు తెప్పించే న్యూస్

## బ్లాస్టింగ్ అప్‌డేట్



**టాకీస్:** పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం పలు సినిమాలతో బిజీగా ఉన్నాడు. ప్రభాస్ నటిస్తున్న స్పిరిట్ సినిమా కోసం అయితే ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాని యానిమల్, అర్జున్ రెడ్డి చిత్రాలకి దర్శకత్వం వహించిన సందీప్ రెడ్డి తెరకెక్కించనున్నాడు. స్క్రిప్ట్ దశలో ఉన్న ఈ సినిమా అప్డేట్ గురించి చాలాకాలంగా ప్రభాస్ అభిమానులు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు. ఇదే సమయంలో సినిమా గురించి రోజుకో ఇంట్రెస్టింగ్ వార్త నెట్టింట హల్చల్ చేస్తుంది. ఫిల్మ్ నగర్ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఈ మూవీ షూటింగ్ అక్టోబర్ నెలలో స్టార్ట్ కాబోతోందని, ఇందులో ప్రభాస్ ఎలాంటి డూప్స్ లేకుండా స్టంట్స్ చేస్తాడని సమాచారం. ప్రస్తుతం 'స్పిరిట్' సినిమా కోసం నటీనటుల సెలక్షన్ జరుగుతున్నట్టుగా తెలుస్తుంది.ఇది పూర్తి కాగానే, సందీప్ రెడ్డి వంగా అక్టోబర్ నెలలో 'స్పిరిట్' సినిమాను ప్రారంభించాలని చూస్తున్నట్లు తెలుస్తుంది. భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ మూవీ రూపొందనుందని అంటున్నారు. ఈ సినిమా స్క్రిప్ట్ రాయడానికి ఊహించిన దానికంటే ఎక్కువ సమయం పట్టడంతో షూటింగ్ ఆలస్యం అయింది. 'స్పిరిట్' సాధారణ పోలీసు థ్రిల్లర్ కాదు, ఈ మూవీతో వంగా కాప్ డ్రామాలలోనే సరికొత్త ట్రెండ్ సెట్ చేయనున్నాడని సమాచారం. 'స్పిరిట్' సినిమా షూటింగ్ షురూ చేసే ముందు ప్రభాస్ తన ప్రస్తుత ప్రాజెక్టులు 'ది రాజా సాబ్', 'ఫౌజీ'లను పూర్తి చేయనున్నారట. ఆ తర్వాతే రెబల్ స్టార్ స్పిరిట్ చిత్రంపై ఎక్కువగా ఫోకస్ పెట్టనున్నారట. ఈ మూవీ కోసం ప్రభాస్ బల్క్ డేట్స్ కేటాయించినట్టు తెలుస్తుంది. ఈ సినిమా కోసం ప్రభాస్ తన బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్ కూడా చేసుకోనున్నారని సమాచారం. అయితే ప్రభాస్ గత సినిమాలలో డూప్స్ ఎక్కువగా స్టంట్స్ చేసేవారట. కాని 'స్పిరిట్'లోని చాలా స్టంట్స్‌ను ప్రభాస్ చేత చేయించాలనేది దర్శకుడి ఆలోచన అని తెలుస్తుంది.. ప్రభాస్‌ని మోస్ట్ వయోలెంట్ రోల్‌లో చూడాలనుకునే ఫ్యాన్స్‌కి ఈ సినిమమాతో ఆకలి తీరడం ఖాయం అంటున్నారు. 'స్పిరిట్'ను 2027లో రిలీజ్ చేయనున్నారు. ఈ సినిమాను భూషణ్ కుమార్, సందీప్ రెడ్డి వంగా, ప్రణయ్ రెడ్డి వంగాలతో కలిసి నిర్మిస్తున్నారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.